కరీంనగర్ వార్త
మంగళవారం 09, ఆగష్టు 2022 16 పేజీలు



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



2లో...

# గొలుసుకట్టు రాతలు మారేదెన్నడో?



అర్థంకాని డాక్టర్ల ప్రిస్కిప్షన్లు

జనరిక్ పేర్లతో మందులు రాయని వైద్యులు

స్పందించని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

అమలుకాని ప్రభుత్వ ఉత్తర్వులు

2 లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** వైద్యులు రాసే గొలుసుకట్టు రాతలు సాధారణ జనానికి అర్థంకాక అల్లాడుతున్నారు. డాక్టర్లు రాసే మందుల చీటీ అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. గొలుసుకట్టు రాతలు.. బ్రాండెడ్ సిఫార్సులు.. రోగుల పాలిట శరాఘాతంగా మారుతున్నాయి. వైద్యుల రాత అర్థంకాక ఖరీదైన మందులు కొనలేక జనం అల్లాడుతున్నారు. జనరిక్ పేర్లతో మందుల చీటి రాయాల్సి ఉండగా బ్రాండ్ పేరుతో రాయడం ఇప్పుడు ఎక్కువ మంది వైద్యులకు పరిపాటిగా మారింది. వైద్యుడి చీటి (ప్రిస్కిప్షన్) వెనుక వాణిజ్య కోణాలుండడం ప్రమాదకరమైన ధోరణిగా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనరిక్ పేర్లతో కాకుండా తమ బ్రాండ్ల పేర్లతో ఔషదాలను రాస్తే కంపెనీలు బారీగా ప్రోత్సాహకాలను అందజేస్తున్నాయి. మందుల చీటీలపై డాక్టర్‌లు రాసే రాతలు కేవలం ఆ డాక్టర్‌లకు సంబంధించిన మందుల దుకాణం వారికే అర్థమవుతోంది తప్ప ఆంగ్ల పండిత పామరులకు సైతం అర్థంకాదంటే అతిశయోక్తి కాదు.

# ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో అల్ఫోర్స్ విజయకేతనం

16 లో..

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ,ప్రభాతవార్త:** ఐఐటి జేఈఈ మెయిన్స్ 2022 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయిలో అద్బుత ర్యాంకులు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- ప్రజా విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2వపేజీలో...







# గొలుసుకట్టు రాతలు మారేదెన్నడో?

మొదటి పేజీ తరువాయి



డాక్టర్లు గొలుసు రాతలో కాకుండా మందుల చీటీలను పెద్ద అక్షరాలతో విడివిడిగా రాయాలంటూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంవత్సరాలు కూడా గడిచిపోయాయి. ఇప్పటివరకు ప్రైవేట్ వైద్యులే కాకుండా ప్రభుత్వ వైద్యులు సైతం మందుల చీటీలను అర్దంకాని రీతిలో రాస్తూ రోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ అయిన ఆదేశాలు అన్ని జిల్లాలకు చేరుకున్నప్పటికీ ఏళ్లు గడుస్తున్నా స్పందన కనబడడం లేదు. కేవలం మందుల చీటిలోని మొదటి అక్షరం సంబంధిత మందుల దుకాణం వారికి కోడ్ బాషలో అర్దమయ్యే రీతిలో ఉంటాయన్న ఫిర్యాదులున్నాయి. ఆంగ్ల అక్షర మాల ప్రకారం ఈ కోడ్ వ్యవహారాం కొనసాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 420 ప్రైవేట్ ఆస్పత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ఆయా పట్టణాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు, పిహెచ్‌సి కేంద్రాలు, కామన్ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఆయా ఆసుపత్రులన్నింటిలో దాదాపు ఎక్కడా ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్లు ప్రిస్కిప్షన్లు రాయకపోవడం, జనరిక్ మందులను సూచించడం లేదు. కాసుల కోసం కక్కుర్తి పడుతున్న కొంతమంది వైద్యులు చూచిరాత వ్యవహారాన్ని కొనసాగిస్తూ రోగుల అమాయకత్వంతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలున్నాయి. సాక్షాత్తు ప్రధానమంత్రి ఆక్షేపణలు వ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ద్వారా జారీ చేసిన ఉత్తర్వులను వైద్యులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మాత్రం ఈ దిశగా దృష్టి సారించకపోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**విపత్కర దోరణి..:** కొన్ని ఔషధ సంస్థల ఉత్పత్తులను రాయడం వల్ల కొందరు వైద్యులకు ఆ ఔషద అమ్మకాల్లో కొంత శాతం కమిషన్ రూపంలో ముడుతుందనే ఆరోపణలున్నాయి. ఔషద షాపుల యజమానులతో , సంస్థలతో కుమ్మక్కై కొన్ని రకాల ఉత్పత్తులనే ఎక్కువగా రాస్తున్నారన్న విమర్శలున్నాయి. ఉదాహరణకు పారాసెటమాల్‌ను జ్వరం వచ్చినప్పుడు, నొప్పి నివారణకు వినియోగిస్తుంటారు. దీన్ని వందల సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయి. 10 టాబ్లెట్లకు రూ.10 నుంచి రూ.50వరకు ధర ఉంటుంది. అంటే సంస్థను బట్టి ఈ ధర మారుతోంది. మెడికల్ షాపులు, సంస్థల ద్వారా డాక్టర్లకు వచ్చే కమిషన్లు కాకుండా ఏడాదికోసారి విదేశీయానాలకయ్యే ఖర్చులను, పుట్టిన రోజులు, పెళ్లి రోజుల పేరిట ప్రత్యేక బహుమతులు తదితరాలను కూడా ఆ ఫార్మసీ కంపెనీలే అందజేస్తుంటాయి. చాలా మంది వైద్యులు తమ ఆసుపత్రిలో సొంతంగా ఔషద దుకాణాలను నిర్వహిస్తున్నారు. వీరు రాసే ఔషదాలు వారి మెడికల్ దుకాణంలో తప్ప మరెక్కడా లభ్యం కావు. ఇదో రకమైన దోపిడీగా బాధితులు అభివర్ణిస్తున్నారు. దోపిడీని అడ్డుకట్ట వేయడాన్ని జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు 'మామూలు'గా తీసుకుంటున్నారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి...:** ఎట్టి పరిస్థితుల్లోనూ ఔషదాల జనరిక్ పేర్లతోనే వైద్యుల ప్రిస్క్రిప్షన్ రాయాల్సి ఉంటుందని 2016 అక్టోబర్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ)/ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సవరణలు చేసి స్పష్టమైన ఆదేశాలు (గెజిట్) జారీ చేసింది. రోగికి అర్దమయ్యేలా, కనిపించే విధంగా పెద్ద అక్షరాలతో రాయాలని సూచించింది. దీనిపై అంతకుముందు సుప్రీం కోర్టు కూడా ఆదేశాలిచ్చింది. అయితే ఎక్కువ మంది వైద్యులు ఇప్పటికీ ఔషదాల బ్రాండెడ్ పేర్లే రాస్తున్నారు. అవి కూడా గొలుసుకట్టు రాతల్లో ఎవరికీ అర్దం కాని రీతిలో ఉంటున్నాయి. నిబంధనలు సైతం పక్కకు పెట్టి ఇష్టారాజ్యంగా ప్రిస్కిప్షన్స్ రాస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను అమలు చేయడంలో ప్రేక్షకపాత్ర పాత్ర వీడి నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో డాక్టర్ జువేరియాను సంప్రదిస్తే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం డాక్టర్లు పెద్ద అక్షరాలతో ప్రిస్కిప్షన్స్, జనరిక్ పేర్లు రాయాలని నిబంధనలున్నాయి. వాటిని పూర్తిగా చూసి చెప్తానని సమాధానమిచ్చి దాటవేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి



**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 188 మంది ఫిర్యాదుల నుంచి వివిధ శాఖలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఈడి ఎస్సీ కార్పోరేషన్ శాఖకు సంబంధించిన 60 ధరఖాస్తులను, జిల్లా పంచాయితీ కార్యాలయానికి సంబంధించిన ధరఖాస్తులు 6, మిగిలిన శాఖలకు సంబంధించి 122 ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాం ప్రసాద్‌లాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిఎంహెచ్‌వో జువేరియా, లాండ్ అండ్ సర్వే అధికారి అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, మత్స్యశాఖ అధికారి దేవేందర్, జిల్లా గ్రామీణభివృద్ధి శ్రీలత రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నవీన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్‌రావు, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నతానియేలు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మధుసూదన్, మెప్మా పీడీ రవీందర్, స్త్రీశిశు సంక్షేమాధికారి పద్మావతి, డిపివో వీరబుచ్చయ్య, స్పోర్ట్స్ అధికారి రాజవీరు తదితరులున్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- ప్రజా విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 08, ప్రభాతవార్త:** వర్షకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైడే కార్యక్రమంలో బాగంగా గ్రామాల్లో పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ ఆర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరం పరిష్కరించాలన్నారు. ఆర్జీలు, వినతులపై సంబందిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండ పారిశుద్య నిర్వహణ గ్రామాలలో పపకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 16 ఆర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఇంచార్జి ఆర్‌డిఓ శ్రీనివాసరావు, వేములవాడ ఆర్‌డిఓ లీల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పులి వేశాల సందడి



**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మొహర్రం వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటుంన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు పీరీల పండుగగా జరుపుకునే మొహర్రం వేడుకలను కుల,మతాలకతీతంగా అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు.ఇందుకు గాను 9రోజులు గ్రామాలు,పట్టణాల్లో పులి వేశదారులతో సందడి నెలకొన్నది. డప్పు చప్పుళ్లతో పులి,సింహం,దయ్యం వేశాదారుల విన్యాసాలు పల్లెల్లో ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంటున్నది.అనాదిగా వస్తున్న ఆచారాలను ప్రజలు ఇప్పటికీ పిరీలను దేవుడుగా కొలుస్తూ పూజలు చేసి మొక్కులు చెల్లిస్తున్నారు.ప్రతి ఏటా పట్టణాలు,గ్రామాల్లో పిరీలను ఒకచోట నెలకొల్పి ఉదయం,రాత్రి వేళలో వాటికి ప్రత్యేక పూజలను తొమ్మిది రోజులపాటు చేసి చివరి రోజున పిరీలను నిమర్జనం చేస్తారు.రాత్రి వేలలో పిరీలు నెలకొలి ఎన చోట అగ్నిగుండం ఏర్పాటు చేసి దాని చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసి కోరికలు తీర్చుమని వేడుకుంటారు. ఇతర వేశాల విన్యాసాలతో మొహర్రం పండుగ గ్రామాల్లో

# జేఈఈ మెయిన్స్‌లో జగిత్యాల వాసికి 291వ ర్యాంక్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్స్ పరీక్షలు సోమవారం విడుదలైన పలితాలలోజగిత్యాల పట్టణంలో నివసిస్తున్న గుండావిఘ్నేష్ కు భారత దేశంలో అల్ ఇండియా ర్యాంక్ జనరల్ కేటగిరిలో 291 ర్యాంక్ సాదించడం జరిగింది.99. 9758శాతం మార్కులతో ఈవిజయాన్ని సాదించడం జరిగింది అన్నారు. జగిత్యాల పట్టణంలో నివశజంచే ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండా శ్రీనివాస్, కుమారుడు విఘ్నేష్ ఇంత ప్రతిభ కనబరచడం పట్ల అతనికి విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనందం వ్యక్తం చేశారు. విఘ్నేష్ విజయం జగిత్యాలకు గర్వకారణమని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

# షహేవర్ కు యువ ఎక్సలెన్స్ అవార్డు

## అవార్డు ప్రధానం చేసిన ఏసిపి ప్రతాప్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన షహేవర్ యువ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నాడు. కరీంనగర్ కు చెందిన ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ అధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకోని యువ ఎక్స్ లెన్స్ ఉత్తమ సేవ పురష్కర్ అవార్డుల ప్రదానోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మిస్టర్ తెలంగాణసయ్యద్ షహేవర్‌కు కు కరీంనగర్ ఏసిపి ప్రతాప్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సొల్లు అజయ్,బర్మ చేతుల మిదుగా అవార్డును అందజేశారు. యువ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న సయ్యద్ షహేవర్,ను సిగ్మా అసుపత్రి చైర్మన్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి, జగిత్యాల ప్రెస్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,జగిత్యాల ముస్లిం కమిటి అధ్యక్షులు ఎంఏ బారీ,అభినందనలు తెలిపారు. ఈ కర్యాక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిలినియం శ్రీనివాస్, కస్తూరి సుజాత, ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమి సభ్యులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కవిత ను కలిసిన జగిత్యాల జడ్పి చైర్మన్



**జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త:** హైదరాబాద్ హెచ్ఐసిసిలో జరిగిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు కార్యక్రమంలో సోమవారం కల్వకుంట్ల కవిత తో జగిత్యాల జిల్లా జెడి ఎ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ , సిరిసిల్ల, భూపాలపల్లి, సిద్దిపేట, కామారెడ్డి జిల్లా చైర్ పర్సనులు కలిసి కొద్ది సేపు మాట్లాడారు.

# గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో సిఎల్‌పి బృందం పర్యటన

## - 16 నుండి 18 వరకు ప్రాజెక్టుల సందర్శన

<u>మంథని - ప్రభాతవార్త</u>



ఇటీవల గోదావరినది వరదలతో తెలంగాణలో ముంపుకు గురైన ప్రాంతాలను సిఎల్‌పి నాయకులు సందర్శించనున్నట్లు సోమ వారం సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 16 నుండి 18వరకు ముంపు ప్రాంతాల్లో సిఎల్‌పి బృందం పర్యటిస్తుందని దీనిలో భాగంగా 16న భద్రా చలం, 17న కాళేశ్వరం, చెన్నూరు, మంచిర్యాల, 18న కడెం, కొమురం భీం ప్రాజె క్టులను సందర్శించనున్నట్లు వారు తెలిపారు. వరదముంపుకు గురైన ప్రాజెక్టుల పరిస్థితులను స్వయంగా తెలుసుకుని ప్రభుత్వ తప్పిదాలను వెలికితీసి ప్రజల ముందు ఉంచుతామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా వరదల కారణంగా మునిగిపోయిన పంట, ఇండ్లు, మత్స్య సంపద మొదలైన నష్టాన్ని అంచావేసి భాదితులకు పరిహారం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకవస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుపెంచటంతోనే భద్రాచలం మునిగిపోతుందని ప్రభుత్వం చెపుతుందని దీనిపైన త్వరలోనే సిఎల్‌పి బృందం పోలవరం ప్రాజెక్టును సందర్శించనుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకవచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలను మహనీయుల గాదలను 75వ స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా ఆజీదీ గౌరవ యాత్ర పేరిట ఈ నెల 9నుండి 15 వరకు అన్ని జిల్లాల్లో పాదయాత్రలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య లక్షా ్యన్ని దేశభక్తిని ప్రజల్లో పెంపొందించటానికి నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రిక కార్యా లయానికి కేంద్ర ప్రభుత్వం తాళం వేయటానికి చేస్తున ్న కుట్రను ప్రజలకు వివరించటం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా మునుగోడులో 2018 కంటె ఎక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## సుల్తానాబాద్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షునిగా గోపి

<u>సుల్తానాబాద్,ప్రభాతవార్త :</u>



సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షునిగా కూకట్ల గోపిని, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల శ్రీనివాసును కౌన్సిలర్లు అందరూ కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ కౌన్సిలర్ల సమస్యలపై అందరం కలిసి ఒకే తాటిపై నిలబడి వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అందరితో కలిసి పరిష్కరించుకుంటామన్నారు. మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కౌన్సిలర్లు అందరికీ గోపి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ గా మురళి

<u>సుల్తానాబాద్,ప్రభాతవార్త :</u>



సుల్తానాబాద్ మున్సిపల్ పరిథిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపానగల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పల్లా మురళీధర్ ను నియమిస్తూ దేవాలయ శాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. డైరెక్టర్లుగా పట్టణానికి చెందిన గందె మల్లిఖార్జున్, గుజ్జ అశోక్‌రావు, ఆరేపల్లి సర్వేశ్, బుద్ధినేని జలజ, ఎక్స్ అఫీషియల్ మెంబర్గా సౌమిత్రి శ్రావణ్‌కుమార్లు నియమింపబడ్డారు. సోమవారం ఉదయం దేవాలయం ఆవరణలో ఎండోమెంట్ పెద్దపల్లి డివిజన్ ఇన్సిపెక్టర్ పాము సత్యనారాయణ వీరందరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ పల్లా మురళి డైరెక్టర్లను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతా రాధాకృష్ణ ఉన్నారు.

## త్యాగధునుల సూర్తిని స్మరింస్తూ జాతీయ జెండా ఎగురవేయాలి : జీయం శ్రీనివాస్

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



త్యాగధనులు సూర్తిని స్మరింస్తూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఏపిఏ(ఆర్జీ3 ఇంచార్జీ) జీయం ఎన్‌వికె.శ్రీనివాస్ సోమవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ జనరల్ మేనేజర్ కార్యలయంలో ముందుగా ఆయా జీయం కార్యలయంలోని ఉద్యోగులకు జాతీయ జెండాలను ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యతో కలిసి పంపిణీ చేశారు. అనతరం ఆయన మాట్లాడుతూ ఏరియాలోని ప్రతి కార్మికునికి జాతీయ జెండాను అందివ్వడం జరుగుతుందని, ప్రతి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు వారి ఇండ్లపై 13వ తేది నుంచి 15వ తేది వరకు జెండాను ఎగుర వేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీయం గుంపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు రాజశేఖర్ రెడ్డి, ఫారెస్ట్ డిజియం బానోతు కర్ణ నాయక్, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, అధికారుల ప్రతినిధి నాగేశ్వర్ రావు, రామూర్తి, తదితరులున్నారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

<u>రామగిరి-ప్రభాతవార్త</u>

మన ఇంటి పరిసరాల్లో నాటిన ప్రతి మొక్క సంరక్షణ ప్రతి ఒక్కరి



బాధ్యతని నాగేపల్లి సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్ సోమవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధు ఆదేశాలతో గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ వివిధ ఆరు పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేసిన ఆయన నాటిన ప్రతి మొక్క సంరక్షణ అందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయాతీ సిబ్బందిలున్నారు.

## ఫ్రెండ్స్ కల్చరల్ నుండి అవార్డు

<u>సుల్తానాబాద్,ప్రభాతవార్త :</u>

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ నుండి వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేసిన యువకులను గుర్తించి వారికి అవార్డులను అందించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ బాధ్యులు తుమ్మ రాజ్‌కుమార్‌కు కల్చరల్ అవార్డును అందజేశారు. కరీంనగర్ ఏసీపీ ప్రతాప్ చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలను గుర్తించి ఫ్రెండ్స్ కల్చర్ అకాడమీ కరీంనగర్ వారు సొల్లు అజయ్ వర్మ అధ్యక్షులు, మిలీనియం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గుర్తించి అవార్డు



ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

<u>మంథని - ప్రభాతవార్త</u>



మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని సమస్యల పరిష్కారానికి అదేవిధంగా సలహాల కోసం నేడు మంగళవారం డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు నిర్వహించే ఈ డయల్ యువర్ డిఎం కార ్యక్రమంలో మంథని డిపో పరిధిలోని ప్రజలు పాల్గొని వారి సమస్యలతో పాటు సలహాలను అందించాలని ఆయన కోరారు. డయల్ యువర్ డిఎం కార ్యక్రమానికి ఫోన్ చేయాల్సిన వారు 995922923 నంబర్‌కు చేయాలని ఆయన కోరారు.

## మంథని హామాలి సంఘం అధ్యక్షునిగా సమ్మయ్య

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



మంథని హామాలి సంఘం అద్యక్షునిగా గుర్రాల సమ్మయ్య ఎన్నికై నారు. సోమవారం హామాలి సంఘ ంలో నిర్వహించిన ఎన్నికల్లో సమ్మ య్య అధ్యక్షునిగా ఎన్నికకాగా, ఉపా ధ్యక్షునిగా కడప నర్సయ్య,, కార్యదర్శిగా మద్రిపల్లి సదయ్య, సహాయ కార్యదర్శిగా ఐలి సతీష్, కోశాధికారిగా అమ్మకంటి సదయ , కార్యవర్గ సభ్యులుగా బిరుదు శంకర్, నాంపల్లి మల్లేశ్,చీరంశెట్టి కుమార్, చిట్టవేన కుమార్, కొత్త సంపత్, మొగిలి రమేశ్,కుడుదుల రాజేందర్,నర్ర ఒదెలు ఎన్నికైనారు. ఎన్నికల అధికారిగా కాశెట్టి సురేశ్ వ్యవహరించారు. కాగా నూతన కార్యవర్గానికి పలువరు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్య అమృతోత్సావాలను ఘనంగా నిర్వహించుకుందాం

### - విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి

<u>మంథని - ప్రభాతవార్త</u>



భారతదేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలో అమృతోత్సవాలను నిర్వహించనున్నట్లు మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. సోమవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో అమృతోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలోని వివిధ స్థాయి స్ఫూర్తికర్తలతో కలసి అమృతోత్సవాలకు వారిని భాగస్వామ్యులుగా చేస్తామన్నారు. ఈ అమృతోత్సవాలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్, రామడుగు మారుతీరావు, మేడగోని రాజమౌళిగౌడ్, మార్వాక రమేశ్, బత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికునికి ఆర్థిక సహాయం

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



రామగిరి మండలంలోని పారిశుధ్య కార్మికునికి గ్రామంలోని పలువురు సోమవారం ఆర్థిక సహాయంను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యలయంలో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నా చంద్రయ్య భార్య రామయ్యపల్లిలో మరణించగా రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ సానుభూతితో రూ.5వేల ఆర్థిక సహాయంను ఇవ్వగా పారిశుధ్య కార్మికునికి వారు అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి సురేష్, రాజేశం, పల్లె తిరుమల్ రావు, కుమార్, మల్లేష్, తదితరులున్నార.

## చేనేత కార్మికుల సమస్యలపై గవర్నర్కు వినతి పత్రం

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి డాక్టర్ తమిళసై సౌందర్యరాజన్ రాజభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల శ్రీ వేంకటేశ్వర చేనేత సంఘం నుండి అధ్యక్షులు బోగ రమేష్, డైరెక్టర్ భోగ యాదగిరి, వేముల మొగిలి, సిరిపురం ఐలయ్య, తౌటు వెంకటేశం, తౌటు లక్ష్మీ, బుర్ల శోభ, మేనేజర్ దాసరి రాములు, తొగర్రాయి గ్రామ మాజీ సర్పంచ్ గుండ మురళి, దాసరి మమత, ఆడెపు భాస్కర్, చేనేత బంధు పథకం కింద ప్రతి చేనేత కార్మికుడికి 10లక్షల రూపాయలు అందించాలని, అనారోగ్యానికి గురైనప్పుడు కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డు ఇప్పించాలని, చేనేత కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని, మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇప్పించాలని నేత కార్మికులకు షెడ్డు నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఇవే కాకుండా నేత కార్మికుల కుటుంబాలకు ప్రతి నెల 35కేజీల బియ్యం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు నిర్మించాలని వినతి పత్రం అందించారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ "ఘర్ ఘర్ తిరంగ" పిలుపు మేరకు గవర్నర్ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని తీసుకున్నారు.

## ఉపాధ్యాయులను నియమించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

మెట్పల్లి - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల వెంకట్రావుపేట్ గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు మెట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే విద్యాసాగర్రావును కలిసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు లేడని ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో 150మంది విద్యార్థులుండగా ఒక్క ఉపాధ్యా యుడు కూడ లేడని విద్యార్థులకు సరిపడే ఆరుగురు ఉపాధ్యా యులను నియమించాలని ఎమ్మెల్యేను కోరగా...స్పందించిన ఎమ్మెల్యే విద్యా సాగర్రావు వెంటనే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫోన్ చేసి విద్యార్థులు నష్టపోకుండా అత్యవసరంగా ఆరుగురు టీచర్లను నియ మించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే ఫోన్కు స్పందించిన మంత్రి ఆది కారులకు, ఉన్నతాధికారులకు ఉత్తర్వులు పంపి ఉపాధ్యాయులను నియ మిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, సర ్పంచ్ మమతా రాజేష్, కొంపల్లి విష్ణు, నత్తి నర్సయ్య, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దాదాపు 10సం.లుగా విధులు నిర్వర్తించి ఇటీవల 317ఉత్తర్వుల ద్వారా జరిగిన బదిలీల్లో బదిలీలపై వెళ్ళిన ఆదిలక్ష్మి, దయానంద్, తిరుమల ఉపాధ్యాయులను ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతి వారీగా ఉపాధ్యాయులకు చిరుకానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపిటిసి పొనకంటి వెంకట్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, హెచ్ఎం గడ్డం శ్రీనివాస్రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మెన్ మీర గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారించాలని నిరవధికంగా విఆర్ఎల నిరసన

### -విఆర్ఎల దీక్షకు బిజెపి మద్దతు

మెట్పల్లి - ప్రభాతవార్త :




సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్ఎ ఐక ్య వేదిక పిలుపు మేరకు మెట్పల్లి డివిజన్ మండలంలోని మెట్పల్లి, ఇ బ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 15రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం ఇట్టి దీక్ష శిబిరాన్ని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నియోజకవర్గ ఇంచార్జి జెఎన్.వెంకట్లు సందర్శించి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. విఆర్ఎలు రెవెన్యూ శాఖలో ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసే క్రమంలో పగలురాత్రి తేడా లేకుండా పని చేశారాని అలాగే తక్కువ వేతనంతో కొన్ని సం.లుగా పనిచేస్తున్నారాని తెలిపారు. న్యాయబద్ధమైన వారి పే స్కేలు ఇస్తామని అసెంబ్లీగా సాక్షిగా ప్రభుత్వం గతంలో ప్రకటించిందని గుర్తు చేశారు. ముందు ప్రకటించిన పే స్కేలు జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల విఆర్ఎల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని న్యాయం జరిగే వరకు ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు మన్నె గంగాధర్, ఆర్మూర్ రంజిత్, బండారి రమేష్, గుంటుక సదాశివ, తుకారాం, శివ, వేణు, విజయ్కుమార్, కోమ్ముల రాజ్ పాల్రెడ్డి, బత్తుల శ్రీనిఆవస్, కలికోట శ్రీకాంత్, యామ వినోద్, రాజమురళి, పందిరి నాగరాజు, ఆకుల శ్రీనివాస్, సాయిచంద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన మెట్పల్లి విద్యార్థులు

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఈనెల 7న హైదరాబాద్లోని మేడ్చల్ సుమంగలి గార్డెన్స్లో కియో జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ ఆర్గనైజర్ సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీలలో మెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జెకెఎఐ షోటోకాన్ కరాటే ఆసోసియేషన్ నుండి 46 మంది విద్యార్థులు పాల్గొనగా పట్టణానికి చెందిన 23మంది విద్యార్థులు కటాస్, స్పైరింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో 9బంగారు పథకాలు, ద్వితీయ స్థానంలో 12వెండి పతకాలు, తృతీయ స్థానంలో 11కాంస్య పథకాలు సాధించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెట్పల్లి కేంద్రంలో కరాటే విద్యార్థులు కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి అత్యధిక బంగారు పథకాలు సాధించి జిల్లా ఒవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫిని కైవసం చేసుకొందని మండల ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీ నాయుడు, జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీన్కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్పర్సన్ దీపికా నర్సింహరెడ్డి, జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీన్, మండల ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీనాయుడు, కరాటే మాస్టర్లు పవన్కళ్యాన్, నవీన్, హరిప్రసాద్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### -మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య

మెట్పల్లి - ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఆధ్యక్షతన స్పెషల్ హెడ్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్, జవాన్సు, జూనియర్ ఆసిస్టెంట్స్ అధికారులతో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో ఈనెల 8నుండి 21వరకు 15రోజుల పాటు జరిగే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆవశ్యకత గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని సమన్వయంతో అన్ని కార్యక్రమాలు షెడ్యూల్డ్ ప్రకారం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ హెడ్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్, జవాన్సు, జూనియర్ ఆసిస్టెంట్స్ అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి మండలాన్ని గంగాధర కోర్టు పరిధిలో చేర్చవద్దు

### - బిజేపి కిసాన్మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండలాన్ని గంగాధర కోర్టు పరిధిలో చేర్చవద్దని బిజేపి కిసాన్మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంగాధర కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న కోర్టులో చొప్పదండి మండలాన్ని చెర్చవద్దని అన్నారు. స్వయంగా న్యాయవాది అయిన క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మండల పరిధిలోని కొన్ని గ్రామాలు కరీంనగర్కు పది కిలోమీటర్ల దూరంలో ఉంటే గంగాధర మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరం ఉంటుందని అన్నారు. నూతన కోర్టులు ప్రజలకు చేరువగా ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని గంగాధర కోర్టు అధికార పరిధిలో చొప్పదండి మండలాన్ని చేర్చినట్లయితే ప్రజలకు చేరువకు బదులు న్యాయాలయాలను దూరం చేసినట్లు అవుతుందని అన్నారు. చొప్పదండి మండలాన్ని కరీంనగర్ కోర్టు అధికార పరిధిలోనే కొనసాగించాలని గంగాధర కోర్టులో విలీనం చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్,



మండల ప్రధాన కార్యదర్శి గొల్లగట్టయ్య భూపాలటప్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, పట్టణ యువమోర్చా అద్యక్షులు తాడూరి శివకృష్ణ, రాజన్నల తిరుపతి, కాయిత సాయి దాడి సురేష్, జాగిరి సాయి గణేష్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్పూర్, ప్రభాతవార్త.

మండలంలోని పెంచికల్పేట గ్రామానికి చెందిన రంగం నర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోగా 21,500 రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ



మేరకు జడ్పి చైర్మన్ ఆదేశాలతో కమాన్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెరాసా అధ్యక్షులు పిన్రెడ్డి కిషన్ రెడ్డి, సర్పంచ్ కొండ వెంకటేష్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు ఎద్దు రాజయ్య, నాయకులు రాచకొండ రవి, గొడిశెల సంపత్, అనవేన వేణు, ఐట్ల పవన్ కల్యాణ్, గడ్డం ప్రకాష్ గౌడ్, సాగర్ల లక్ష్మణ్, కిష్టయ్య, రాజు, లక్ష్మణ్, పిడుగు ఓదెలు, నారాయణ, మనోహర్, వెంకటేష్, యేసయ్య తదితరులున్నారు.

## వానలకు కూలిన ఇళ్ల బాధితులకు ఆర్థిక సాయం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొండాపూర్,మల్కపేట గ్రామాల్లో ఇటీవల భారీ వానలకు కూలిన ఇళ్ల బాధితులకు గౌడకులస్తులు ఆర్థిక సాయం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్ ఇళ్లు కూలిన గౌడ కులస్తులకు రూ.5 వేల చొప్పుల ఆర్థిక సాయం చేశారు. కొండాపూర్ గ్రామానికి చెందిన తీగల మల్లేశంగౌడ్, మల్కపేట గ్రామానికి చెందిన కాసారపు తిరిపతిగౌడ్‌లకు నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మపల్లి ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, అబ్బసాని శంకర్‌గౌడ్, దేవయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, అంజయ్య గౌడ్, తాళ్లపల్లి శ్రీకాంత్‌గౌడ్, శంకరయ్య,పర్శరాములు, వెంకన్నగౌడ్‌లు ఉన్నారు.

## విద్యార్ధులకు ఏక రూప దుస్తుల పంపిణి చెసిన సర్పంచ్

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలం సోమారంపేట గ్రామాంలోఈ ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు దుస్తుల పంపిణి చెసిన సర్పంచ్ కాచం శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో 40మంది విద్యార్ధులకు పంపిణి చెసారు ఈ క్రార్యక్రమంలో ఉపసర్పంచ్ నలువాల రాజు యాదవ్ పంచాయితీ కార్యదర్శి ప్రియాంక ఎస్ ఎమ్. సి. చైర్మెన్ లక్ష్మణ్ సత్యనారాయణ రెడ్డి అశోక్ మాధవి పాల్గోన్నారు

## ఆదర్శ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్బంగా పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఈసందర్బంగా పలువురువిద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమంలో క్రీయశీలక పాత్రలుగా నిలిచిన వారి వేశదారణ ధరించి పలువురిని ఆకట్టుకున్నారు. పింగళివెంకయ్య రూపోందించిన త్రివర్ణ పథకాన్ని చేతబూని ఔన్నత్యాన్ని చాటారు. ఈకార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్ కోల రమేష్, ఉపాధ్యాయ బృందం పలువురువిద్యార్థులు పాల్గోన్నారు.

## మక్క పంటను పరిశీలించిన అధికారులు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మల్లన్నపల్లి గ్రామంలో పలువురు రైతులు వేసిన మక్క పంటను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈమేరకు ఫ్రంట్‌లైన్ డెమో ద్వారా వ్యవసాయ పరిశోదన స్థానం డా. పి. మధుకర్‌రావు పంటలను పరిశీలించారు. కలుపు మందు పిచికారి చేసేవిధానాన్ని వారికి వివరించారు. కాలరిస్ ఎక్స్‌ట్రా అనే మందును గొల్ల రాజయ్య, భక్తుశ్రీనివాస్‌లతో పిచికారి చేయించారు. మక్కలో కలుపు మొత్తం నివారించడం పై సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండలవ్యవసాయ అదికారి బి. వంశీకృష్ణ, ఎఇఒ ప్రసన్న కుమార్, పలువురు రైతులు పాల్గోన్నారు.

## పొన్నం పాదయాత్రను విజయవంతం చేయండి

### - పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు దేశంలోని పార్లమెంట్ అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్రకు పిలుపునిచ్చిన నేపథ్యంలో చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అద్వర్యంలో పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ మాజీ ఎంపిటిసి పొన్నం ప్రభాకర్ ఈనెల 9 నుండి 18వ వరకు గంబీరావుపేట నుండి హుస్నాబాద్ నియోజక వర్గ ఎల్కతుర్తి వరకు నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. దేశంలో పెరిగిన ధరలపై జిఎస్టీ పై ప్రజా వ్యతిరేక పరిపాలనపై చేస్తున్న పాదయాత్రకు చొప్పదండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంబోజి సునిల్, పట్టణ ఎస్సీ సెల్ కనుమల్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు మావురము రాములు, గొడుగు తిరుపతి అఖిల్ పాల్గోన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాకతో సమూల మార్పులు

### - బిఎస్పీ నియోజక వర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



బిఎస్పీ రాష్ట్ర అద్యక్షునిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాకతో రాష్ట్రంలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయని నియోజక వర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్ అన్నారు. ఆర్ ఎస్ప్రవీణ్‌కుమార్ పార్టీలో చేరి సంవత్సరం పూర్తైన సందర్భంగా నగర అద్యక్షులు మల్లారపు శ్యాం ఆద్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేయగా ఆయన హజరై మాట్లాడారు.తెలంగాణ ప్రజల బతుకులను మార్చడానికి ఆర్ఎస్ వచ్చాడని తన పదవిని త్యాగం చేసి బహుజనుల కోసం వచ్చారని అన్నారు. రానున్న ఎన్నికల్లోరాష్ట్రంలో బిఎస్పీ హవా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల రోహిత్, ఆర్నకొండ సెక్టార్ అద్యక్షులు పిట్ట మనోహర్, దీకొండ సంజు, కనుకం శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రావణ్, మల్లేష్,తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

# మండల విద్యాధికారి కార్యాలయంలో పాముల బెడద

### -బయపడుతున్న సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల విద్యాదికారి కార్యాలయంలో పాముల బెడదతో సిబ్బంది బయపడిపోతున్నారు. కార్యాలయ ఆవరణలో తరుచుగా పలు పాములు తిరగడంతో కార్యాలయం నుంచి బయటకు వెళ్లాలంటే విధులు నిర్వర్తించే సిబ్బంది జంకుతున్నారు. కార్యాలయ ఆవరణలో గడ్డి పెరగడంతో పాటు ప్రహారి గోడ రంధ్రాలు ఉండడం, అక్కడక్కడ భూమిలో రంధ్రాలు ఉండడంతో వాటినుండి పాములు రావడంతో సిబ్బంది వాటిని చూసి భయపడుతున్నారు. మూత్రవిసర్జనకు వెళ్లాలంటే జంకుతున్నారు. గత కొద్ది రోజుల నుండి తరుచుగా వర్షాలు కురవడంతో కార్యాలయ ఆవరణం మొత్తం బురుద మాయంగా తయారైంది. అధికారులు స్పందించి అవరణలో మట్టిని పోసి చదును చేస్తే పరిసరాలు శుభ్రం అవడంతోపాటు పాముల బెడద నుండి విముక్తి కలుగు తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యాలయంలో మండలం లోని పలు పాఠశాలల్లో విధులను నిర్వర్తిస్తున్నా ఉపాధ్యా యులకు శిక్షణ కార్యక్రమాలు సమావేశాలను నిర్వహిస్తు ఉంటారు. తరుచుగా పలువురు ఉపాధ్యాయులు కూడా విద్యాదికారి కార్యాలయానికి వస్తూ ఉంటారు. కార్యాలయానికి కిటికీలు సరిగా లేకపోవడంతో వాటిలో నుండి కార్యాలయం లోపలికి వస్తాయని సిబ్బంది బయపడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి చర్యలు చెపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పత్తి క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పత్తి క్షేత్రాలను ఏరువాక కేంద్రం ఆద్వర్యంలో పలువురు శాస్త్రవెత్తలు పరిశీలించి పలు సూచలను చేశారు. ఈ మేరకు ప్రధాన శాస్త్రవెత్త డా. తిరుమల్‌రావు, జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా. కె. మదన్‌మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్త ఎం. రాజేంద్రప్రసాద్, క్షేత్ర సందర్శన చేసి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిప్రసన్న, రాజశేఖర్, ప్రసన్నకుమార్, పలువురు రైతులు పాల్గోన్నారు.

## కరెంట్ షాక్‌కు గురై బర్రె మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన రైతు జక్కుల రమేష్‌కు చెందిన బర్రె కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన బర్రెలు తిరిగి వస్తున్న సమయంలో రావుల రాజయ్య మాటు వద్ద బోరు విద్యుత్ తీగలు కింద పడి ఉండటంతో అటుగా వస్తున్న బర్రె కాలుకు చుట్టుకొని తెగి విద్యుత్ షాక్‌కు గురి మృతి చెందినట్లుగా రమేష్ తెలిపారు. సుమారు దీని విలువ 60వేల రూపాయలు ఉంటుందని, నిరుపేద కుటుంబానికి చెందిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా రమేష్ వేడుకున్నారు. కాగా సంఘటన స్థలాన్ని సర్పంచ్ పులిపాక నగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు సందర్శించి, విద్యుత్ శాఖాధికారులకు సమాచారం అందించారు. రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హర్‌ఘర్ తిరంగా అభియన్ ప్రజలు బాగస్వాములు కావాలి

### -బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:



ఆజాదిక అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్‌ఘర్ తిరంగా అభియాన్ బృహ త్తర కార్యక్రమంలో ప్రజ లందరూ భాగస్వామ్యం కావాలని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్య నారా యణ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపుమేరకు చొప్పదండి పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటా జాతీయ జెండాలను పంచుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్బంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో త్యాగాల వలన వచ్చిన స్వతంత్ర్యం వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరూ బాగస్వాములు కావాలని ప్రతి పౌరుడు వారి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తినా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి చొప్పదండి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మాచర్ల శశి,జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, నాయకులు జిట్టకుమార్, తాడూరి శివ, వడ్లూరి సుదాకర్, రొడ్డవేణి రాజు, చిల్ల శ్రావణ్, తదితరులు పాల్గోన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మండల కేంద్రంలోని శ్రీ ఆదివరహ స్వామి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. ఉదయం సుప్రభాతం, నిత్య భిషక్త్రం, గోపూజ, తీర్థ ప్రసాద గోష్టి, అగ్ని ప్రతిష్ట యోగ శాల ప్రవేశం, నిత్య పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, నిత్య హోమం, పూర్వాహుతి, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భారీగా హాజరై దర్శనం చేసుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మరో రెండు రోజులు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. మంగళవారం మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఈ వేడుకలకు హాజరు కానున్నారు. కాగా ఈ వేడుకల్లో ఆలయ కమిటీ



చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావు, డైరెక్టర్లు దండె కనకరత్నం, భూపల్లి జ్యోతి, కొలిపాక లక్ష్మి హాజరయ్యారు. ఆలయ ఈవో కాంతా రెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాద్ శ్రీనివాస్ ఆచార్యులు పాల్గొన్నారు. అమెరికాలో నివాసం ఉండే సంతోష్ కుమార్ సహజలో స్వామివారి కవచం కోసం 1.40లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనగంటి రామారావు, ఈవో కాంతా రెడ్డి, ముప్పిడి బాలక్రిష్ణ తది తరులున్నారు.

**ఆదివరహ స్వామిని దర్శించుకున్న బండి అపర్ణ...** శ్రీ ఆదివరహ స్వామి జయంత్యుత్సవాల్లో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ భార్య బండి అపర్ణ స్వామివారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి మొక్కులు చెల్లించుకున్నారు. జయంత్యుత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన బండి అపర్ణకు ఆలయ అర్చకులు ఆలయ చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కాంట్రాక్టర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

రామడుగు, ప్రభాతవార్త:



గత ఏడాది మండల కేంద్రంలోని వాగుపై 26 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ఇటీల కూలి పోవడంతో గీత కార్మికులు, రైతులు ఇబ్బంది పడు తున్నారని, తక్షణమే కాంట్రా క్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు టీడీపీ నేతలు సోమవారం ఫిర్యాదు చేశారు. గత నలభై సంవత్సరాలుగా మండల కేంద్రంలోని గీత కార్మికులు రైతులు చుట్టూ పక్క గ్రామాల ప్రజలు బ్రిడ్జి విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం 26 లక్షలు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ నాసిరకం సిమెంట్ ఇసుకతో నిర్మించి బ్రిడ్జి కూలిపోవడానికి కారకుడయ్యాడని, తక్షణమే కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేసి నూతన బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. టిడిపి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి జంగం అంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అమీర్‌శెట్టి, సుధాకర్ గట్టయ్య, కాంతయ్య, వెంకటేశం, మనోజ్ తదితరులున్నారు.

## శ్రావణ సోమవారం ఏకాదశి పూజలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



శ్రావణ సోమవారం ఏకాదశి కలిసిరావడంతో నగరంలోని శివ కేశవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉపవాసాలు పాటిస్తూ ఆలయాలను సందర్శించి గోత్రనామాదులతో అభిషేక అర్చనలు చేయించుకుని ఆధ్యాత్మిక పారవశ్యం చెందారు. పాతబజార్ గౌరీశంకర, కమాన్‌రోడ్ రామేశ్వర, భగత్‌నగర్ భవానీశంకర, ఆదర్శనగర్ రాజరాజేశ్వర ఆలయాలు, శివపంచాయతనం, శివలింగాలు గల ఆలయాలు, ఇతర వైష్ణవాలయాలు భక్తుల దర్శనాలు, ప్రత్యేక పూజలతో కిక్కిరిసిపోయాయి.

## ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ట్రినిటి ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

ఐఐటి. జేఈఈ మెయిన్స్ 2022 ఫలితాల్లో ట్రినిటి కళాశాల విద్యార్థులు





ఉన్నతమైన ర్యాంకులు సాధించా రని కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో ఆల్ ఇండియా లెవల్‌లో బి.అశ్విత్ (ఓపెన్ కేటగిరీలో) 975 ర్యాంకు , ఫణి హరిశ్రియ 985 వ ర్యాంకు, రాకేశ్ 2424, ఆకాశ్ 2885, అక్షయ్ 4331, పద్మభూషణ్ 6898, సందీప్ 7284, ప్రవీణ్ 7311 ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 217 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఐఐటి అడ్వాన్స్, ఎన్ఐటి, ఐఐఐటి, ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడానికి అర్హత సాధించారని తెలిపారు. ఈ విజయం విద్యార్థులు, అధ్యాపకుల కృషి వల్లే సాధ్యమయ్యిందన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ఫౌండర్ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డిలు అభినందించారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవ సన్నాహక సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో సోమ వారం స్వతంత్ర భారత వజ్రో త్సవ ద్విసప్తాహం ప్రారంభో త్సవ సన్నాహక సమా వేశాన్ని సోమవారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు, పంచాయతీ కార్యదర్శులకు స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జాతీయ పతాకాలు గ్రామాల వారీగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపివో వేణు మాధవ్, ఎపివో, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులున్నారు.

## విజయదుర్గాదేవి ప్రతిష్ఠా పత్రిక ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



నగరంలోని కిసాన్ నగరంలోని పరివార సమేత శ్రీవిజయదుర్గాదేవి ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం పాతబజార్ గౌరీశంకర కార్యాలయంలో అర్చకుడు పురాణం మహేశ్వరశర్మ ఆవిష్కరించారు. ఈ నెల 15 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనుండగా 15న ఉదయం పుణ్యహవాచనం, మంటప పూజ, హోమం, సాయంత్రం అధివాసం, రాజోపచార పూజలు, 16న హవనాలు, స్నపనం, సాయంత్రం అదివాసములు, 17న ఉదయం ప్రాణప్రతిష్ట హర్ణాహుతి, అన్నదానం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



తిమ్మాపూర్ మండలం మొగిలిపాళెం గ్రామానికి చెందిన ఎలుకపెల్లి పోచమ్మ అనారోగ్యంతో మర ణించగా వారి కుటుంబ సభ్యు లను సోమవారం బీజేపీ మాన కొండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ప్రభుత్వం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాశం రాఘవరెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మణ్, మర్రి శ్రీకాంత్, ఎలుకపెల్లి స్వామి, పాశం నిరంజన్‌రెడ్డి, కుమారస్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందితో సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా చెపట్టే కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కమీషనర్ శాంతికుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 8 నుండి 22 వరకు నిర్వహించే కార్యక్రమాలపై మున్సిపల్ సిబ్బందికి కమీషనర్ అవగాహన కల్పించారు. వార్డులవారిగా నిర్వహించే కార్యక్రమాన్ని సూచించారు. దేశ సర్వభౌమత్వం, సమగ్రత పెంచేలా కృషి చేయాలని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేలా చూడాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులు పి. రవీందర్, ఎన్నం అంజయ్య, ఎస్. రాజయ్య, టి. లలిత, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తల్లి పాల విశిష్టతను వివరించారు. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసానన ఇర్వహించారు. ఈ కార్యమ్రంలో ఉప సర్పంచ్ కూస మౌనిక సతీష్, వార్డు సభ్యులు మునిగంటి రాకేష్, చిన్నవేన తులసి సతీష్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, అంగన్‌వాడీ టీచర్ సరోజన, ఎఎన్ఎం కళావతి, ఆశా వర్కర్ కోటగిరి జోష్న తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన అగిమల్ల వెంకటేష్‌కు 14వేలు, తోటపల్లి శ్రీనివాస్‌కు 13వేలు, దొంతరవేన శంకర్‌కు 26వేలు, ఎం.ఓదెమ్మకు 12వేలు, ఊదరి రమేష్ కేరాఫ్ రక్షికుమార్‌కు 22వేలు, ఊదరి రమేష్ కేరాఫ్ హహేష్మంత్‌కు 9వేల రూపాయలు చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు అత్తె చంద్రమౌళి లబ్ధిదారులకు సోమవారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు కూరాకుల సంపత్, బ్రమాండ్ల పెల్లి కుమారస్వామి, కాసిపేట మధునయ్య, చల్లూరి రాజ్‌కుమార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, టిఆర్ఎస్ నాయకులు ఏడు మేకల ఉపేందర్, దొంతరవేన సది, మాతంగి చంద్రయ్య, అగ్గిమళ్ల కొమురయ్య, అబ్బు రఘుపతి రెడ్డితోపాటు పలువురున్నారు.

## బిడ్డ ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో దోహదం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని, బిడ్డ ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో దోహదపడుతాయని అంగన్‌వాడీ టీచర్ శైలజ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని అల్లూరు ఎస్టీ కాలనీలో 1వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ శైలజ తల్లి పాల విశిష్టతను వివరించారు. అదేవిధంగా పిల్లలకు అన్నప్రసాన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు టీకాలా పని చేస్తాయని, పిల్లలకు బాల్యదశలో తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, పిల్లలు, వారి తల్లిదండ్రులున్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త :




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని స్థానిక శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనియేషన్, ఇంజనీరింగ్ విభాగంలో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్స్‌లో చురుకుదనంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత విలక్షణాలను పెంపొందించుకుంటూ ప్రాంగణ నియమా జిల్లా ఎంపికయ్యేలా విద్యార్థులందరూ సాధన చేయాలని సూచించారు.అనంతరం డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మనలోని బలహీనతలను తగ్గించుకుంటూ, పాశ్చాంశాల్ని సమాజాన్ని అవగాహన చేసుకొని మెరుగైన నైపుణ్యాలను పెంచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన, ఆధునిక శాస్త్ర సాంకేతిక ప్రయోగశాలలు, అనుభవం గల అధ్యాపక వర్గం, క్రీడా మైదానాలు ఆదర్శ వంతంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్.నరేష్ కుమార్ మాట్లాడుతూ లాజికల్ థింకింగ్, స్మార్ట్ వర్క్ అనేది శిఖరాలకు చేర్చుతాయి అని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులను ఉన్నత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మొక్కల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఒక్కో స్కూల్‌కు 75 మొక్కల చొప్పన పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జూలపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలకు సర్పంచ్, కమాన్‌పూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బొల్లపల్లి శంకర్ గౌడ్ సోమవారం మొక్కలను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన ఈ మొక్కలను ఈ నెల 10 నుంచి అన్ని స్కూళ్లల్లో నాటించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణారెడ్డి, జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం కమలాకర్ రావు సార్, స్కూల్ టీచర్లు, విద్యార్థులు, కారోబార్ బర్ల భూమయ్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్

గొల్లపల్లి ప్రబాతవార్త





జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గంగదేవిపల్లి అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ సుజాత ఆద్వర్యంలో శ్రీమంతాలు,తల్లిపాల వారోత స వాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సింగిరెడ్డి రమాదేవి మరియు స్వప్న మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేసి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని అన్నారు.తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా,దృడంగా,ఉంటారని అన్నారు.తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ప్రతి తల్లి తమ పిల్లలకు తప్పకుండా తల్లిపాలు తాగించాలని,డబ్బాపాలు తాగించడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని,కావున బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించడం దా ్వరా మొదటి టీకా ప్రారంభమవుతుందన్నారు.ఆరు నెలలు నిండేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత,వార్డు మెంబరు ్,అంగన్వాడి టీచర్స్ ఊటుకూరి రమాదేవి, పులి జలజ, స్వప్న, సింగిరెడ్డి రమ,ఆశ హరిమల, ఆయా లక్ష్మి,పిల్లలు ,గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారిని సన్మానించిన సర్పంచ్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి వచ్చిన వైద్యాధికారిని డాక్టర్ సాహితిని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, జూలపల్లి సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో పల్లె దవకానాలు అభివృద్ధి చేయాలని లక్ష్యంతో 24గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంలో జూలపల్లి గ్రామ హెల్త్ సెంటర్‌కు కొత్తగా వచ్చిన డాక్టర్ సాహితిని సర్పంచ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణారెడ్డి, ఎఎన్ఎం వినోద, వార్డు సభ్యులు చొప్పరి బీమరాజు తదితరులున్నారు.

## ఓదెలలో చెవిలో పూలు పెట్టుకొని సమ్మె చేస్తున్న విఆర్ఏలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలాలలో విఆర్ఏ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె నేటికి 15వ రోజు. సోమవారం సమ్మె చేపడుతున్న విఆర్ఏలు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ నిండు శాసన సభలో ప్రకటించిన విఆర్ఏల సమస్యలను వెంటనే అమలు చేయాలని, సిఎం కేసీఆర్‌కు నిమ్మకు నిరెత్తనట్లు ఉంటున్నాడని అన్నారు. విఆర్ఏలు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కోశాధికారి రాపల్లి శ్రీనివాస్, మధునయ్యలు పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

పెగడపల్లి - ప్రభాతవార్త :



తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లి పాలలోనే బిడ్డ ఎదుగుదల, రోగ నిరోదక శక్తిని పెంపొందించే గుణాలుంటాయని సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి పెర్కొన్నారు. సోమవారం లింగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సా వాలలో భాగంగా తల్లులకు ముర్రుపాలు ప్రాముఖ్యతను, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు తల్లి పాలతో పాటు అనుబంద పోషకాహారం ప్రాముఖ్యత గురుంచి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హారిక, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సుహాసిని, రూప, ఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మొహర్రం వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాలలో గత రెండు రోజుల నుండి మొహర్రం వేడుకలు కొనసాగుతున్నాయి. మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున పులి వేషాదారణ వేసి మండల కేంద్రంలో ప్రధాన రోడ్డుపై ఉన్న వాణిజ్య సముదాయాలలో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేశారు. పులివేషాదారుల నృత్యాలు చేయగా పిల్ల, పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున సందడి చేశారు.

## ఘనంగా బిఎస్‌పి పార్టీ సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఎస్‌పి పార్టీలో చేరి సంవత్సరం పూర్తి చేసుకొన్న సందర్భంగా సోమవారం వీణవంక మండల కేంద్రంలో బిఎస్‌పి నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర మహిళా కన్వీనర్ ఆకినపల్లి శీరిష మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తియినప్పటికి ఎస్‌సి, బిసి, మైనార్టీ వర్గాలను అణిచివేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని బిఎస్‌పి పార్టీలో సంవత్సరం పూర్తి చేసుకున్నారని అన్నారు. అణగారిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే బిఎస్‌పి పార్టీని అదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, నియోజకవర్గ అధ్యక్షులు మారపల్లి మొగిలయ్య, మండల కన్వీనర్ అంబాల రాజయ్య, సుమలత, సదయ్య, రాజు, వెంకట స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నేతా కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



నేతన్న భీమా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సిఎం కేసీఆర్ ప్రకటించడంతో జమ్మికుంట నేతా కార్మికులు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దురదృష్టవశాత్తు నేత కార్మికులు మృతి చెందితే 5లక్షల రూపాయల భీమా అందజేసి ఆ కుటుంబానికి భరోసా కల్పించనున్నారు. నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త :



శ్రావణమాసం సోమవారం పర్వదినం సందర్భంగా శ్రీలక్ష్మి నర సింహ స్వామి దేవాలయం అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వర దేవాల యంలో శివుడికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చ కులు పాల ప్రవీణ్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శివుడికి అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ధర్మపురి సమీపాన గల శ్రీఅక్కపెల్లి రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శివునికి అభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు గోదావరి స్నానమాచరించి రామలింగేశ్వరాలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.

## స్ఫూర్తి పాఠశాలలో భజరంగ్ దళ నేత జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



భజరంగ్ దళ్ పెద్దపల్లి జిల్లా సహ సంయోజక్ భూ తగడ్డ రాజ్‌కుమార జన్మదిన వేడుకలను సోమ వారం స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కార్యకర్తలు ఘ నంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో దయ్యాల శ్రీనివాస్, గనవేన నవీష్, సతీష్, గిన్న, పండు, రాహుల్, రవితేజ, కుమారస్వామి, సాయి కుమార్ తదితరులున్నారు.

# రేషన్ దుకాణాల్లో.. కాంట.. తంటా

- బియ్యం తీసుకునేందుకు వినియోగదారుల ఇక్కట్లు
- దుకాణం ఎదుట పడిగాపులు పడుతున్న జనం
- సాంకేతిక లోపంతో సమస్యలు - పరిష్కారం చూపాలంటున్న డీలర్లు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** డిజిటల్ కాంటలో తలెత్తిన సమస్యలతో వినియోగదారులకు, రేషన్ డీలర్లు తిప్పలు తప్పడం లేదు. రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం పాత కంటాలు తీసుకోని, కొత్త డిజిటల్ కంటాలను పంపిణీ చేసింది. ప్రతి వినియోగదారునికి పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టింది. కానీ క్షేత్రస్థాయిలో వినియోగదారుకుల బియ్యం పంపిణీ చేసే సమయంలో డిజిటల్ కాంటలో ఒక్క డిజిట్ ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న పంపిణీ జరగడం లేదు. దీంతో వినియోగదారులు బియ్యం తీసుకునేందుకు పడిగాపులు పడే పరిస్థితి నెలకొంది. అలాగే రేషన్ డీలర్లు కూడా అవస్థలు పడుతున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామల్లో 35 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రతి నెల ప్రభుత్వం పంపిణీ చేసే ప్రజా పంపిణీ సరులుకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ జరుగుతుంది. అందులో భాగంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యల్లో భాగంగా ప్రతి రేషన్ డీలరుకు కొత్త డిజిటల్ కాంటను కేటాయించారు. ప్రతి వినియోగదారుడు బయోమెట్రిక్ ద్వారా బియ్యం పొందాల్సి ఉండగా,దానికి ఈ డిజిటల్ కాంటకు అనుసంధానం చేశారు. ఒక్కో వినియోదారుడు బియ్యం తీసుకునే సమయంలో ఒక్క గ్రాం ఎక్కువగా ఉన్నప్పటికి బయోమెట్రిక్ ఒప్పుకోవడం లేదు. దీంతో ప్రతి వినియోగదారునికి పంపిణీ చేసేందుకు సమయం పదిహేను నిమిషాల నుంచి అరగంట వరకు సమయం పడుతుంది. దీంతో నిత్యం పది మంది వరకు పంపిణీ చేసే వరకే సమయం సరిపోవడం లేదని డీలర్లు చెబుతున్నారు. మిగితా వినియోగదారులు సైతం పొద్దంతా వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొటుంది. వారం రోజుల్లో గ్రామంలో సరుకుల పంపిణీ ప్రక్రియ పూర్తి చేసే డీలర్లకు ఎక్కువగా రోజులైనా సరుకులు పంపిణీ జరగడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ డిజిటల్ కాంటలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించాలనీ పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని పలువురు డీలర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా వినియోగదారులకు,రేషన్ డీలర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైనా ఎంతైనా ఉంది.

# 11న ఫ్రీడం రన్ విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా చేపట్టనున్న ఫ్రీడం రన్‌ను 30 వేల మందితో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. సోమవారం సాయంత్రం అదనపు కలెక్టర్ చాంబర్‌లో కార్యక్రమాల కార్యచరణపై సంబంధిత అధికారులు, వివిధ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షించారు. జిల్లా కేంద్రంలో 11న కోర్టు చౌరస్తా (అంబేద్కర్ విగ్రహం) నుంచి ఆర్ట్ కళాశాల వరకు 30వేల మందితో ఫ్రీడం రన్ నిర్వహించాలని, పాఠశాల, కళాశాలల విధ్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, విధ్యార్థులు పాల్గొనేలా చూడాలని ఆయన ఆదేశించారు. 13న అంబేద్కర్ స్టేడియం నుంచి టవర్‌సర్కిల్ వరకు ర్యాలీ, 14న అమరవీరుల స్థూపం నుంచి ఆడిటోరియం వరకు కళాకారులచే ర్యాలీ అనంతరం జానపద గేయాలను ఆలపించేలా చూడాలన్నారు. 16,17 తేదీల్లో మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ వంటి ఆటల పోటీలను నిర్వహించి 18న బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్ నియోజకవర్గాలలో 14న జానపద కళాకారులచే కార్యక్రమాలను నిర్వహించేలా చూడాలన్నారు. మెప్మా పీడి రవీందర్, జిల్లా క్రీడల అధికారి రాజవీర్, బిసి వెల్ఫేర్ అధికారి రాజమనోహర్ తదితరులున్నారు.

# వెలుగులు పంచే జీవితాలతో చెలగాటమొద్దు

- విద్యుత్ చట్ట సవరణ బిల్లుపై వ్యతిరేకత - విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆందోళన
- ప్రైవేటీకరణ కోసమే కేంద్రం సవరణ బిల్లు

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న విద్యుత్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ జేఏసీ పిలుపుమేరకు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ జిల్లాశాఖ ఆద్వర్యంలో సమ్మె ప్రారంభించారు. సోమవారం కరీంనగర్‌లోని ఎన్‌పిడిసిఎల్ ఎస్‌ఈ కార్యాలయం వద్ద ఉద్యోగులు ఆందోళనకు దిగారు. నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లు కేవలం ఉద్యోగస్తులకే కాదని, వినియోగదారులకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ప్రజలందరి ఇండ్లకు వెలుగులు పంచే విద్యుత్ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగామాడొద్దన్నారు. దేశంలోని తయారీ చేసే ప్రభుత్వ విద్యుత్ కేంద్రాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేసి అంబానీ, ఆదానీ వంటి బడా కార్పోరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉద్యోగులతో పాటు రైతులు, నిరుపేదల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికే కేరళ, కర్ణాటక, వెస్ట్‌బెంగాల్, తెలంగాణ, పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీల్లో తీర్మాణాలు చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా వ్యతిరేకిస్తున్నారని, ఆయన మద్దతు కూడా విద్యుత్ ఉద్యోగులకుందని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలతో పోరాడుతూ సేవలందించిన ఏకైక సంస్థ విద్యుత్ ఉద్యోగులని తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల జీవితాలతో ఆడుకునే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేయెుద్దన్నారు. ప్రైవేటీకరణను ఉపసంహరించుకునే వరకు ఉద్యమిస్తామని ఉద్యోగులు, జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ సమ్మెకు టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు సంఘీభావం తెలిపారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు నిత్య కల్యాణాలు సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వరస్వామి ఆలయం బద్దిపోచమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసింది. శ్రావణ రెండవ సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దాదాపు 30 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకునా న్నరని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులకు దర్శనాలను కల్పించారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వివాహ శుభలేఖ అందజేసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం హైదరాబాద్‌లో కలిసి తన కుమారుడు మణిదీప్ వివాహానికి ఆమా ్వనిస్తూ శుభలేఖను అందజేశారు. ఈ నెల 21న గోదావరిఖనిలో జరుగనున్న తన కుమరునికి వివాహానికి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట కుమార్తె ఉజ్వల, కుమారుడు మణిదీప్ ఉన్నారు.

## కొండ శంకరయ్యకు డాక్టరేట్ ప్రదానం

**వెల్గటూర్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కొండ శంకరయ్యకు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. జాతీయ భూభౌతిక పరిశోదన సంస్త ఎన్‌జిఆర్ఐ)లో ఎలక్ట్రికల్ ఇమేజ్ ఆఫ్ ఇండియా పరిశోధన చేసినందుకు శుక్రవారం జరిగిన ఓయూ స్నాతకోత్సవం సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా డాక్టరేట్ స్వీకరించారు. ప్రస్తుతం ఆయన గుజరాత్‌లోని వడోదర ఓఎన్‌జిసిలో సూపరిండెంట్ జియోపిసిస్ట్‌గా పనిచేస్తున్నారు. శంకరయ్యకు డాక్టరేట్ రావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.



# డెయిరీ పాల ఉత్పత్తుల అమ్మకాలు పెంచాలి

**- కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు**



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ డెయిరీ పరిధిలోని పాల ఉత్పత్తుల విక్రయదారులు అమ్మకాలు పెంచి అభివృద్ధికి తోడ్పడాలని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు అన్నారు. సోమవారం కరీంనగర్ డెయిరీ కార్యాలయ సమావేశ మందిరంలో డెయిరీ పార్లర్ ఇంచార్జిలకు 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించడంతో పాటు వారితో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించాలని సూచించారు. పాల ఉత్పత్తులు, స్వీట్లు తదితర కరీంనగర్ డెయిరీ నిర్ణయించిన ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు. అంతే గాకుండా డెయిరీ ఉత్పత్తుల అమ్మకాలను పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి డెయిరీ పార్లర్‌లో అవసరమైన స్టాక్‌ను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, డెయిరీ ఔట్‌లెట్‌లను పరిశుభ్ర వాతావరణంలో ఉంచాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంప్యూటరైజ్డ్ బిల్లింగ్, స్కానర్లు కూడా అందజేస్తామని తెలిపారు. ప్రతి ఔట్‌లెట్‌లో సిసి కెమెరాలు ఇన్‌స్టాల్ చేసి డెయిరీకి అనుసంధానం చేస్తామన్నారు. అనంతరం కరీంనగర్ డెయిరీ అడ్వైజర్ వి.హన్మంతరెడ్డి మాట్లాడుతూ కస్టమర్లతో ఏ విధంగా ప్రవర్తించాలో, అమ్మకాలు ఏ విధంగా పెంచాలో అనే అంశాలపై ఔట్‌లెట్ నిర్వాహకులకు వివరించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పి.శంకర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, డెయిరీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన సీనియర్ సిటిజన్స్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో కొత్తగా పది లక్షల మందికి పెన్షన్ అందజేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో సీనియర్ సిటిజన్స్ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా పది లక్షల మందికి పెన్షన్ ఈ నెల 15వ తేదీ నుండి ఇస్తామని చెప్పడం వల్ల తెలంగాణలో ప్రతిఒక్క వృద్ధుల ముఖంలో ఆనందం చూస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఏది చేసినా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం చేస్తారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 2016 రూపాయలను 36 లక్షల మందికి ఇస్తున్నారు. ఇప్పుడు మరో పది లక్షల మందికి వృద్ధులకు పెన్షన్ ఇవ్వడంతో మొత్తం 46 లక్షల మందికి పెన్షన్ రాబోతుందని ఇది చాలా సంతోషమని, ఈ పెన్షన్‌తో వృద్ధులు నెలమొత్తం ఆనందంతో గడుపుతారన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కేసీఆర్‌కు ప్రతిఒక్కరం రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, యూత్ ప్రెసిడెంట్ అవధూత మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు బియ్యాల కొండల్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీమారి దేవయ్య, నాయిని పాపారావు, మొగిలి లోకేష్, మహేష్, రమేష్, రంజిత్‌రెడ్డి, మధు, శ్రీనివాస్, అంజి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఏనుగుల వెంకటయ్య, వేల్పుల భూమయ్య, రౌతు హన్మాండ్లు, రాజయ్య, లచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, కొమురయ్య, బక్కయ్య, బుచ్చయ్య, మల్లయ్య, రెడ్డి కనకయ్య, రాజేశం, రాజ నర్సయ్య, స్వామి, రాజిరెడ్డి, 50 మంది సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి త్రివర్ణ శోభితం కావాలి

**- స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకోవాలి**

**- సింగరేణి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి త్రివర్ణ శోభితం కావాలని, స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకోవాలని సింగరేణి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సింగరేణిలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహణపై సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బందికి జాతీ జెండాదలను అందించేందుకు వీలుగా 70వేల త్రివర్ణ పతాకాలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బందికి జాతీయ జెండాలు, జెండాల కర్రలను పంపిణీ చేయాలని సంస్థ డైరెక్టర్లు ఏరియా జిఎంలను ఆదేశించారు. ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రతీ ఒక్కరి ఇళ్లపై జెండా ఎగరాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి భవన్ నుంచి జిఎం కో ఆర్డినేషన్ కె.సూర్య నారాయణ, జిఎం పర్సనల్ ఐఆర్, పిఎం ఆనంద రావు, కొత్తగూడెం నుంచి జిఎం పర్సనల్ వెల్ఫేర్, ఆర్‌సి కె.బసవయ్య ఉండగా, సింగరేణి ఆర్జీ 1 ఏరియా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎం కల్వల నారాయణ, ఎస్ఓటుజిఎం రాంమోహన్ , ఏరియా రక్షణాధికారి కెవి రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, నరేన్ చక్రవర్తి తదితరులున్నారు.

# ఈ నెల 16న సిరిసిల్లలో కవి సమ్మేళనం

**- దేశభక్తి కవితాంశంతో కూడిన కవితలకు ఆహ్వానం**

**- జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం**

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 08, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ఆగస్టు 16న సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు కవితలు 20పంక్తులక మించకుండ ఉండాలని కవితాంశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని దేశభక్తి పూరితమైన కవితలు ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న కవులు తన కవితలను ఈ నెల 12వ తేది సాయంత్రం ఐదు గంటల్లోగా వాట్సాప్ నంబర్ 9441024490 కు తమ వివరాలు పంపాలని తెలిపారు. కవులు తమ కవితలను పంపిచేటపుడు వాట్సాప్‌లో టైప్‌చేసి పంపాలని లేని పక్షంలో రాత స్పష్టంగా అర్థం అయ్యేలా ఉండలన్నారు. కవితల ఎంపికలో సీనియర్ కవుల ఆధ్వర్యంలో వేసిన 5గురు సభ్యుల కమిటిదే తుది నిర్ణయమని పెర్కొన్నారు. ఎంపికయిన కవులకు వాట్సాప్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు.

## డిగ్రీ సెకండ్ సెమిస్టర్ పరీక్షల్లో 6గురు డిబార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షల్లో ఆరుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్మీ జవానులకు రాఖీలు పంపిన మహిళా అధ్యాపకులు



**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఆర్మీ జవానులకు రాఖీలను తపాలాశాఖ ద్వారా పంపించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సంధర్భంగా భారత జవాన్లలో ఆత్మీయత, దేశ సౌభ్రాతృత్వం, ప్రేమ భావం పెంపొందించేందుకు 80 మందికి రాఖీలను పంపించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగాపై సింగరేణి డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై సింగరేణి డైరెక్టర్లు ఎస్‌చంద్రశేఖర్, ఎన్.బలరాం అన్ని ఏరియాల జిఎంలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని ఏరియాలలో జాతీయ జెండాదలు, వారికి సంబంధించిన కర్రలను అందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతీ ఒక్కరి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే విధంగా ఏర్పాట్లు చేయాలని జిఎంలకు దిశా నిర్దేశం చేశారు. ఆర్జీ 2 ఏరియా నుంచి చేస్తున్న ఏర్పాట్లను ఎస్ ఓటుజిఎం ఎస్.సాంబయ్య ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు. అనంతరం ఏరియా ముఖ్య అధికారులతో జిఎం టి.వెంకటేశ్వర్ రావు హర్ ఘర్ తిరంగాపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఓటుజిఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ ప ర్సనల్ అధికారి వేణుగోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి రమణ ఉన్నారు.



# వంద మీటర్ల జాతీయ జెండా ప్రదర్శనతో దేశభక్తిని చాటిన విద్యార్థులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ఆగస్టు పదిహేనున గల జెండా పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ వజ్రోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆవునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 100 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భారత స్వాతంత్ర వజ్రోత్సవాలు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ యొక్క ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించి దేశ గొప్పతనాన్ని, స్వాతంత్ర్య ఉద్యమ పోరాట చరిత్రను, నాయకులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పద్మ, సువర్ణ, ఉమా, అనురాధ, పర్శరాం, మనోహర్, శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుడు తడుకల సురేష్, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత దేశం స్వాతంత్రాన్ని సాధించుకొని 75వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన పిలువు మేరకు రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై ఈ వేడుకలను ప్రారంభిస్తారు. ఈ నెల 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఈ వేడుకలను చేపట్టనున్నారు.

## మల్యాలలో పీరీల వద్ద హుండీలో నగదు చోరీ

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>

మల్యాల మండల కేంద్రంలో దొంగల హవా కొనసాగుతోంది. నిన్న మొన్నటి వరకు బైకులు మాయం చేసిన ఆగంతకులు, తాజాగా మొహరం పండుగ సందర్భంగా పీరీల వద్ద ఏర్పాటు చేసిన హుండీ పై కన్నెసి చోరీకి పాల్పడ్డ సంఘటన వెలుగులోకి వచ్చింది. మార్కేండేయ గుడి సమీపంలో గల పీరీల మసీద్‌లో ఉన్న హుండీని పగలగొట్టి అందులోని సుమారు 8వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లిన్నట్లు మసీద్ నిర్వాహకులు శంషుద్దీన్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొహరం వేడుకలలో భాగంగా పీర్ల వద్ద ప్రతి రోజు భక్తులు వచ్చి కట్న కానుకలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకోసం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన హుండీ నగదు చోరీకి పాల్పడడం చర్చనీయాంశమైంది. ఈ మేరకు మల్యాల ఎస్ఐ చిరంజీవి సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ జరుపుతున్నారు.



## రేకుర్తి 18వ డివిజన్‌లో డ్రై డే కార్యక్రమం

<u>కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:</u>

రేకుర్తి 18వ డివిజన్‌లో సోమవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా 18వ



డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్ డివిజన్‌ను సందర్శించారు. డివిజన్‌లోని షేఖాన్ నగర్‌లో ప్రజలకు పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమం పారిశుద్ధ్య పనులను గురించి వివరించారు. డివిజన్‌లో పలు ఇళ్ళను పరిశీలించి ఇళ్ళలో ఉన్నటువంటి పాత కూలర్లలో, పాత కుండలలో, డ్రమ్ములలో ప్లాస్టిక్ వ్యర్థాలలో ఉన్నటువంటి నీటిని పారబోసి ఎండ పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, జవాన్ మల్లేశం, అర్పీ విజయ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు కారోబార్లు వినతి పత్రం అందజేత

<u>కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:</u>

కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల కారోబార్లు గ్రామ పంచాయితీ సిబ్బంది కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కొత్తపల్లి ఎంపిడివో



శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సోమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ పంచాయితీ సిబ్బంది అందరికి కనీస వేతనం రూ. 19,500 చెల్లించాలని, గ్రామపంచాయితీలో పనిచేస్తున్న కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్రం సిఎం గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రకటించిన భీమా 2 లక్షలు అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. పిఎఫ్, ఇసిఐ అమలు చేయాలని, 8 గంటల పనిదినాన్ని అమలు చేసి, ఆదివారం రోజు సెలవు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల కారోబార్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిమలో ఇఎన్‌టి వైద్యుల రాష్ట్ర సదస్సు బ్రోచర్ విడుదల

<u>కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:</u>

స్థానిక నగునూర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో సోమవారం తెలంగాణ రాష్ట్రస్థాయి ఇఎన్‌టి వైద్యుల సదస్సు బ్రోచర్‌ను ప్రతిమ మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ ఆచంట వివేకానంద విడుదల చేశారు. ఈ సందర్భంగా డీన్



మాట్లాడుతూ.... వచ్చే నెల 16 నుంచి 18 వరకు రాష్ట్రస్థాయి ఇఎన్‌టి వైద్యుల సదస్సును ప్రతిమ మెడికల్ కాలేజీలో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 800 మంది ఇఎన్‌టి వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అంతర్జాతీయ ప్రముఖ ఇఎన్‌టి వైద్యుల ప్రసంగాలు, సర్జికల్ వర్క్ షాప్ నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ సీఈవో రామచంద్రం, డాక్టర్ రవీందర్ రావు, డాక్టర్ అమిత్ కుమార్, డాక్టర్ సిహెచ్ రమణ చారి, డాక్టర్ సారాయి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను ధనవంతులను చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యం

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

దళితులను ధనవంతులను చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు.



తెలంగాణ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళితబంధు పథకం ద్వారా జమ్మికుంట మున్సిపల్ పరిధీలో లక్ష్మి రైస్ డిపో షాప్‌ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులను ధనవంతులుగా మార్చడానికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, రావికంటి రాజ్‌కుమార్, యూత్ నాయకులు భోగం వెంకటేష్, అనిల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఆయన జమ్మికుంటలో విలేకరులతో మాట్లాడుతూ... మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల గంభీరావు పేట ఎక్స్ రోడ్ నుండి ప్రారంభించి హుస్నాబాద్ వరకు కొనసాగే పాదయాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఇంగిలే రామారావు, ఇమ్రాన్, ముద్దమల్ల రవి, కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్‌పిని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయం

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>



బహుజన సమాజ్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని చొప్పదండి నియోజకవర్గం బిఎస్‌పి ప్రధాన కార్యదర్శి ఆనపురం మహేష్ కోరారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపడానికి పార్టీలో చేరి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మల్యాల అంబేద్కర్ విగ్రహం ముందు కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ రవీందర్, మండల కన్వీనర్ నర్సయ్య, అరవింద్, శ్రీనివాస్, లక్ష్మణ్, మల్లయ్య, తిరుపతి, రవి, సాయి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గెల్లు



<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండల కేంద్రానికి చెందిన సూరోజు జయప్రద అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న టిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కో ఆప్షన్ మెంబర్ హామీద్, మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి, నాయకులు అమృత ప్రభాకర్, లోకేష్‌తో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బల్మూరి

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు వీరమ్మ అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న



కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ మృతిరాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*
గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో సిఐటియు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తంగళపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు సిటిఐయు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి ఎంపిడిఓ లచ్చాలుకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో అనేక సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేయించుకుంటుంది కానీ వారి వేతనాలు పెంచడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం జూన్ నెలలో వివిధ శాఖల సంస్థలు, కార్పోరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు 11వ పిఆర్‌సిని ప్రకటించి వేతనాలు పెంచడం జరిగిందని, మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కూడా పిఆర్‌సిని అమలు చేస్తూ కేటగిరీల వారీగా వేతనాలు నిర్ణయించి ఇవ్వడం జరుగుతుందని కానీ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను మాత్రం విస్మరించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించి ప్రభుత్వం జీవో నెంబర్ 51ను తీసుకువచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పద్ధతిలో ప్రతీ గ్రామంలో 500 జనాభాకు ఒక కార్మికున్ని కేటాయించడం జరిగిందని, కానీ మల్టీ పర్పస్ విధానానికి సంబంధించి 2011 జనాభా ప్రతిపాదిక చేపట్టడం జరిగిందని ప్రస్తుతం రెట్టింపు జనాభా పెరిగినందున 2022 సంవత్సరం జనాభా ప్రాతిపదికన గ్రామాల్లో పంచాయతీ సిబ్బందిని నియమించి వారందరికీ కూడా 11వ పిఆర్‌సిని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బందిపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ వేధింపులు అధికంగా ఉన్నాయని గ్రామపంచాయతీలలో కార్మికులను అక్రమంగా తొలగించడం జరుగుతుందని, కార్మికులకు సంబంధించి కనీస సౌకర్యాలు సబ్బులు, బట్టలు, నూనెలు, గ్లౌస్‌లు, రక్షణ మౌళిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందించడం లేదని మండిపడ్డారు. మండలంలో పూర్తిస్థాయిలో కార్మికుల సమస్యలపై పర్యవేక్షణ జరిపించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపిడిఓ పరిష్కరించి ప్రభుత్వ పరిధిలో ఉన్న డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మన హక్కులను సాధించుకోవడంలో రాబోయే రోజుల్లో జరిపే పోరాటాలకు గ్రామపంచాయతీ కార్మికులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణవేణి, రాజు, పద్మ, దుర్గయ్య, నర్సయ్య, చంద్రం, కిషన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*
రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కాలేజీని కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేసిన సందర్భంగా తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి టిఆర్ఎస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అవధూత మహేందర్‌లు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాను మెడికల్ హబ్‌గా మారుస్తున్న మంత్రి కేటిఆర్‌కు సిరిసిల్ల ప్రాంత ప్రజలు, యువకుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న గొప్ప వనాయకుడు మన కేటిఆర్ అని వెల్లడించారు. సిరిసిల్ల ప్రాంత ప్రజలు ఎప్పుడూ మంత్రి కేటిఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. మెడికల్ కాలేజ్ సిరిసిల్లకు రావడం వల్ల ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య అందుతుందని అలాగే డాక్టర్ కావాలనుకునే విద్యార్థి కల తీరుతుందని తెలిపారు. ఇప్పటికే నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయడం దీనితో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం సిరిసిల్ల ప్రాంతానికి వంద సంవత్సరాల అభివృద్ధిని ఎనిమిది సంవత్సరాల్లో చేసి చూపించారని, రానున్న కాలంలో కేటిఆర్‌ను సిరిసిల్ల ప్రజలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బియ్యాల కొండల్‌రావు, పాపారావు, మొగిలి లోకేష్, నెల్లుట్ల మహేష్, రమేష్, రంజిత్‌రెడ్డి, మధు, శ్రీనివాస్, అంజి, స్వామి, సాయి, రాజు, ప్రశాత్, భూషణ్, మల్లేష్, శ్రీకాంత్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, నాయకులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*
జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శీలం స్వామి విద్యార్థి విభాగం అధ్యక్షుడు నవాజ్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, రాష్ట్ర నాయకులు అక్కరాజు శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డిలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా డైనమిక్ లీడర్ కేటీఆర్ సారథ్యంలో ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందని, కాలేజీ మంజూరు చేయడమే కాక వందసీట్లు కేటాయించి మౌళిక సదుపాయాల కోసం నిధులు కూడా కేటాయించడం కేసీఆర్ ప్రభుత్వం వల్లనే సాధ్యమైందన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో తుర్కపల్లిలో ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని విద్యార్థులు, యువకులు ఎక్కడికక్కడ గ్రామాల్లో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. స్వరాష్ట్ర ఫలాలు ఒక్కొక్కటిగా ప్రజలకు అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్‌లకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రొడ్డ దేవదాసు, కాసొల్ల దుర్గా ప్రసాద్, మిరుదొడ్డి యాదగిరి, క్యారం మనోహర్, ఆదర్శ పటేల్, గుణశేఖర్, దేవేందర్, ప్రశాంత్, అనిల్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



# హైదరాబాద్ తరలిన ప్రజాప్రతినిధులు

*రుద్రంగి, ప్రభాతవార్త :* ముఖ్యమంత్రి కేసిఆర్ గారిచే హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు ప్రారంభోత్సవానికి మండల ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు తరలివెళ్లారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డితో కలిసి సోమవారం వారు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.




# జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహం పురస్కరించుకొని తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భారత స్వాతంత్ర్య



వజ్రోత్సవ దినోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించుకుని కార్యక్రమం గురించిన వివరాలను విద్యార్థులకు వివరించారు. రెండు వారాల పాటు కొనసాగే ద్విసప్తాహం వేడుకలలో ముందురోజు పాఠశాలను అలంకరించుకోవడం తర్వాతి రోజులలో ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన, పాటల, ఆటల పోటీలు ఏకపాత్రాభినయం, నృత్య పోటీలు నిర్వహించబడతాయని ప్రధానోపాధ్యాయులు అనురాధ తెలిపారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని పాఠశాలలో డెబ్బై ఐదు మొక్కలు నాటబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఒకరోజు విద్యార్థినీ విద్యార్థులకు సిరిసిల్లలోని విమల్ థియేటర్‌లో గాంధీ సినిమా చూపించబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సిరిసిల్ల వెళ్లి రావడానికి వాహనాన్ని, సినిమా టికెట్లు ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కె.గణేష్, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ ప్రధాన సభ్యులు అబ్బాయి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :*
ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి రాచర్ల స్వర్ణకారుల సంఘం, బొప్పాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులను



ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వంగాల రవీందర్, సెక్రటరీ పయ్యావుల రామచంద్రం, ట్రెజరర్ నాయిని భాస్కర్‌రెడ్డిలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వంగాల రవీందర్ రాచర్ల స్వర్ణకారుల సంక్షేమ సహాయ నిధికి తనవంతు సాయంగా 25 వేల రూపాయలు అందించారు. అదేవిధంగా చేయి విరిగినటువంటి నిరుపేద అయి చెన్నోజు శ్రీనివాస్ అనే స్వర్ణకారునికి వంగాల రవీందర్ 2 వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. మును ముందు అతనికి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వంగాల రవీందర్, సెక్రటరీ పయ్యావుల రామచంద్రం, ట్రెజరర్ నాయిని భాస్కర్‌రెడ్డి, జోన్ చైర్మన్ నంది కిషన్, రాచర్ల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు మండలోజు రాజయ్య, కార్యదర్శి వంగాల సురేందర్, ఉపాధ్యక్షులు వంగాల నరేందర్, కోశాధికారి శ్రీరామోజు శ్రీనివాస్, సంఘం బాధ్యులు వంగాల శ్రీనివాస్, వంగాల వసంత్ కుమార్, శ్రీరామోజు భాస్కర్, వంగాల నాగభూషణం, శ్రీరామోజు దేవరాజు, నరసింహాచారి, చేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం పాదయాత్రను విజయవంతం చేయాలి

*రుద్రంగి, ప్రభాతవార్త :* మంగళవారం నుండి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గంభీరావుపేట మండల కేంద్రం నుండి ఎల్లంతుర్తి వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి పిలుపునిచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుత ప్రజాస్వామ్య పరిరక్షణ, కాంగ్రెస్ పటిష్టత, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. గంభీరావుపేట నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర ఈ నెల 18వ తేదీన ఎల్లంతుర్తి వరకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, తర్రె లింగం, గుగ్గిళ్ళ వెంకటేష్, సామ మోహన్‌రెడ్డి, పల్లి గంగాధర్, కట్కూరి దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



# మారుమూల గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

**- జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో గల అన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాలను సందర్శించి, వారి స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీసుపై గల నమ్మకాన్ని రెట్టింపు చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేయాలని సూచించారు. ఎటువంటి సమస్యలనైనా గ్రామీణ ప్రాంత ప్రజలు పోలీసు అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలియజేయాలని సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. జిల్లాలో పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను అంతమోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ హర్షవర్ధన్ శ్రీవాస్తవ, సబ్ డివిజనల్ సీఐలు, వై.రమేశ్‌బాబు సైదరావు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## సవారీ బంగ్లా షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త

మండలంలోని గిమ్మ, కాప్రి, పిప్పర్‌వాడ, సిర్సన్న, నిరాల, మకోడా, కాంటా పలు గ్రామాలల్లో సవారీ బంగ్లా షెడ్లను ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలతో పాటు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలతో మమేకమై పాలన కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా బీజేపీ పాలనపై ఒత్తిడి పెరగడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణ చేస్తామంటూ ప్రకంపనాలు పలికిన బీజేపీ నేతలు గెలిచిన తర్వాత పరిశ్రమలను అమ్మకానికి పెట్టి యువత భవిష్యత్‌పై నీళ్లు చల్లారన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి, వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, చంద్రయ్య, ఆదిలాబాద్ ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

ఉట్నూర్, ప్రభాతవార్త

ఈనెల 9న అన్ని తెగల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్వహణ కమిటీ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న 9తెగల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ భారీ బహిరంగ సభను ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుర్క బాపురావు, మంగం విషం రావు, సోయం రాందాస్, సిడాం సోనేరావ్ పాల్గొన్నారు.





## కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు వరంగా మారాయని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ రూ. 3,40,000, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రూ.5,0000 ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. సీఎం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 75వ భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

జైనథ్, ప్రభాతవార్త

75వ భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈసమావేశానికి సర్పంచులు, అధికారులు హాజరు కావాలన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం అందజేత

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని రాయిగూడ గ్రామానికి చెందిన ఆత్రం గోవింద్ గత కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలోని చికిత్స పొందుతున్నాడు. గోవింద్ డ్వాక్రా, వెలుగు, ఐకేపీలో వీఓఏగా పని చేస్తున్నాడు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగా లేక పోవడంతో సిరికొండ యువసేన వారు గోవింద్‌కు ఆర్థిక సాయాన్ని రాయిగూడ గ్రామంలోని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు సాయిని, స్వామి, సాయి, కృష్ణ, రవి, నరేష్, దత్తు, గంగాధర్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



## బీజేపీకి తెలంగాణలో పుట్టగతులు లేకుండా చేస్తాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ పార్టీకి తెలంగాణలో పుట్టగతులు లేకుండా చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ వెంటనే ప్రస్తుత పార్లమెంట్ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు కాంబ్లే బాలాజీ నాయకులు సూర్యవంశీ మాధవ్ నాందేవ్, శివాజీ,ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

ఆదిలాబాద్, ప్రభాతవార్త



జిల్లాలో పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను అంతమోదించాలని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ ఈ చంద్రమౌళి ఆధ్వర్యంలో బృందం ఆదివారం అర్ధరాత్రి జైనథ్ మండల డోల్లార గ్రామ శివారలో భారీ ఎత్తున పేకాట ఆడుతున్నట్టుగా విశ్వసనీయ సమాచారం మేరకు ఒక కొట్టంలో దాడి చేయగా సంఘటనా స్థలంలో ఏడుగురు నిందితులు పేకాట అడుగ పోలీసు వారిని చూసి నలుగురు పారిపోయారు. ముగ్గురు నిందితులు సంఘటన స్థలంలో పట్టుబడ్డారు.ఏడుగురు నిందితులపై జైనథ్ పోలీసు స్టేషన్‌లో కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరి వద్ద నుంచి పేకాట ముక్కలు, రూ. 1,39,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## 20క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం పట్టివేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఆదివారం సాయంత్రం ఆదిలాబాద్ గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని రాంపూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రకు బోలేరో మాక్స్ వాహనంలో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని తరలిస్తున్నారు అనే విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా 20 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఆదిలాబాద్ పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన నిందితుడు రెహమాన్‌ను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



# తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో మహాధర్నా

నిర్మల్, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఈ రోజు లోకసభలో ప్రవేశపెట్టాలనుకుంటున్న విద్యుత్ సవరణ బిల్లు 2022ను వ్యతిరేకిస్తూ జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ విద్యుత్ ఉద్యోగలు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు సోమవారం నిర్మల్‌లోని పవర్ హౌస్ కాంపౌండ్‌లో నల్ల



టీషర్టులు, నల్ల బ్యాడ్జీలు ధరించి సుధీర్ఘ మహా ధర్నా చేశారు. రాబోయే విద్యుత్ బిల్లు వలన ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోవడమే కాకుండా వినియోగదారులకు ప్రభుత్వాలు ఇప్పుడు కల్పిస్తున్న సబ్సిడీలు మొత్తం రద్దయి ఛార్జీలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యుత్‌రంగం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్తుందని చట్టంలో ఉన్నట్లు విద్యుత్ సంస్థలను ముక్కలు చేసి ఫ్రాంఛైజీలుగా బడా పారిశ్రామికవేత్తలకు అమ్ముకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వస్తే విద్యుత్ చార్జీల నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోంచి కేంద్రం పరిధిలోకి వెళ్తుందని, విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్‌లు కేంద్రమే నియమిస్తుందని, రాబోయే కాలంలో బిఎస్ఎన్ఎల్ పరిస్థితే విద్యుత్ రంగానికి దాపురించి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్ఈ జయవంత రావు చౌహాన్, డిఇలు మధుసూధన్, రాజేశ్వర్ రావు, 1104 యూనియన్ ఋండి ఏ.పోచయ్య, శ్రీనివాసరావు, రేగుంట రాజేశ్వర్, మనోహర్ స్వామి, 327 యూనియన్ నుండి నారాయణ, అమీనుద్దీన్, మచెందర్, సాయిందర్, టిఆర్‌వికెఎస్ నుండి ప్రభుదాస్, రహీం పాషా, జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యుత్ కార్మికులు, అధికారులు, అర్టిసన్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని భారతీయ జనతా పార్టీ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు జాతీయ జెండాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ సందర్బంగా భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రజలందరూ ప్రతి ఇంటి మీద, పాఠశాలలు, కళాశాలల్లో 13,14,15వ తేదీలలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని మరియు దేశ సమగ్రతను చాటాలని భారత దేశం ఇంకా అభివృద్ధి సాధించాలని ప్రతీ ఒక్క భారతీయ పౌరుడు నరేంద్ర మోడి నాయకత్వంలో జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ కుమారి, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జి ఆత్మారాం, నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గౌడ్, జిల్లా ఉపాద్యాక్షుడు గుల్బం చక్రపాణి, విశాల్, బీజేపి నాయకులు హరీష్‌బాబు, అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్, సిర్పూర్ తాలూకా కన్వీనర్ వీరభద్రచారి, మండల అధ్యక్షుడు ఈశ్వర్‌దాస్, శ్రీశైలం, జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, ఎంపిటిసి వికాస్ గరామి, ఉపాద్యాక్షులు చేరాల శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు కార్తిక్, శ్రీనివాస్, నాయకులు ముత్తు అశోక్, వసంత్, చిప్ప రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాలు పంపిణి చేస్తున్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

# ప్రమాదకరంగా మూల మలుపు

ఖానాపూర్,ప్రభాతవార్త



ఖానాపూర్ నుండి మెట్‌పల్లి వైపుగా వెళ్లే ప్రధాన రమదారిపై ఉన్న రోడ్డు గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చాలా దెబ్బతిని ప్రమాదకరంగా తయారు అయిందని ప్రయాణికులు అంటున్నారు. ఈ వైపు నుండి బస్సులు, ఇతరత్రా వాహనాలు నిత్యం వెళ్తుంటాయని, ఖానాపూర్ నుండి మెట్‌పల్లి, జగిత్యాల వైపుకు నిత్యం రాత్రింబవళ్లు ప్రజలు ప్రయాణం చేస్తూ ఉంటారని అదే విధంగా వర్షానికి రోడ్డు పూర్తిగా ఆ మూల మలుపు వద్ద చెడిపోయిందని వాహనాలు అదుపు తప్పి ప్రమాదం జరిగే అవకాశం చాలా వరకు ఉన్నందున ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లక ముందుగానే ఆ ప్రదేశంలో తాత్కాలిక మరమ్మతులు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

# నిర్మల్ వార్త



## తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం పోస్టర్స్ విడుదల

లోకేశ్వరం, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ధర్మోరలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఛైర్మన్ ముష్కం రామకృష్ణ గౌడ్, తెలంగాణ ఫోరం లోకేశ్వరం మండల కన్వీనర్ యం. ఆంజనేయుల చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఆగస్టు 14 నాడు హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీక సన్మాన కార్యక్రమం పోస్టర్స్ విడుదల చేసిన సందర్భంగా ఉద్యమకారుల నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు, పూర్తి స్థాయిలో అమరవీరుల గుర్తింపు, ప్రభుత్వ సహాయం, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల డిక్లరేషన్ ప్రకటించాలని, స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, పెన్షన్, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో 20% వాటా కేటాయించాలని ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముష్కం రామకృష్ణ గౌడ్, లోకేశ రం మండల కన్వీనర్, మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఛైర్మన్ యం. ఆంజనేయులు, సాయేందర్, ప్రకాష్, సాయాగౌడ్, దేవాగౌడ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన పీరీలు

లోకేశ్వరం, ప్రభాతవార్త

లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లోకేశ్వరంలో మహమ్మదీయుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన పీరీలు కొలువుదీరాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతియేటా శ్రావణ మాసంలో తొలి సందెపొద్దు కనిపించిన ఐదు రోజుల తర్వాత పీరీలను అందంగా అలంకరించి ప్రతిష్టించడం తాత ముత్తాతల నుండి ఆనవాయితీగా వస్తున్న ఆచారమని, ప్రతిరోజు భక్తులు సమర్పించే మలీదముద్దలు, రోట్‌లతో భక్తిశ్రద్ధలతో పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి 5 రోజుల తర్వాత గంగానదిలోగానీ, చెరువులోగానీ తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తామని తదితర విషయాలను పేర్కొన్నారు.



కొలువుదీరిన పీరీలు

మంచిర్యాల వార్త

## ఎయిర్ పోర్టు మంజూరీలో..

# ప్రధాన నిర్లక్ష్యం తెలంగాణ సర్కారుదే



**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో తెలంగాణ రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికైనా ప్రత్యేక చొరవ చూపాలని పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సిందియా అన్నారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్యని ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఎయిర్ పోర్టుకు సంబంధించి పలు విషయాలు చర్చించారు. ముఖ్యంగా విమానాలు టేక్ ఆఫ్, ల్యాండింగ్ సమయంలో ఇబ్బందిగా ఉన్న కొన్ని నిర్మాణాలను తొలగించాలని ఉంటుందని, అలాగే ఎరోడ్రమ్‌ను అనుకొని అనుకుంటా వైపు వెళ్తున్న రోడ్డుకు ప్రత్యామ్నాయంగా సీసీఐ సమీపం నుంచి మరో రహదారి నిర్మించాలని ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. అలాగే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి 162 ఏకరాల భూమి అదనంగా అవసరమవుతుందని మంత్రి తెలిపారన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయంలో మరో లేక రాయనున్నట్టు కేంద్ర మంత్రి తమకు వివరించినట్టు పాయల శంకర్ తెలిపారు.

## అధికారమంతా రెండు కులాల చేతుల్లోనే

### - డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్

**నేరడిగొండ, ప్రభాతవార్త**

తెలంగాణలో అధికారమంతా కేవలం రెడ్డి, వెలుమలైన రెండు కలాల చేతుల్లోనే ఉందని డీఎస్‌పీ (దళిత్ శక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ వమరాజ్ ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చేరుకున్నారు. పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర సందర్భంగా అక్కడి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 10శాతం లేని అగ్రకులాలు తెలంగాణను ఏలుతున్నాయని, కానీ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది బీసీ, ఎస్టీ, ఎస్టీలైన అమాయక ప్రజలేనని గుర్తు చేశారు. 90శాతం ఉన్న అట్టడుగు వర్గాలకు అధికారాన్ని తీసుకురావడం కోసమే తెలంగాణ వ్యాప్తంగా పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్రని చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు ముస్లిం, బీసీ నాయకులు స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా అధ్యకుడు వెంకటేష్, బోథ్ మార్కెట్, చైర్మన్ రావుల భోజన్న, తేజాపూర్ ఉప సర్పంచ్ సాగర్, ముస్లిం నాయకులు అప్సర్, సాజిత్, మండల కో ఆర్డినేటర్ నరేష్ పాల్గొన్నారు.



## నిరాశ్రయుడు అయిన స్నేమితుడికి చేయూత

**ముధోల్,ప్రభాతవార్త**



లోకేశ్వర్ మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన భూమన్న అనే నిరుపేద కుటుంబానికి చెందిన పెంకుటిల్లు భారీ వర్షం వల్ల కూలిపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్న స్నేహితులు ఒన గ్రూప్‌లో సమాచారన్ని పంపారు. అందరూ సకాలంలో స్పందించి వారితో తోచిన సహాయంగా టిన్ షెడ్డు వేసి ఇవ్వాలని అనుకున్నారు. ఒక వారంలో రేకల షెడ్డును అతనికి అందివ్వడం జరిగింది. తోటి స్నేహితుడికి సహాయం చేయడం అనే ఆలోచన చాలా గొప్పదని పెద్ద కూతురు మూడవ తరగతి ఒక ప్రైవేటు స్కూల్‌లో చదువుతుంది. ఆమెకు బుక్స్ కొని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఆనందితి ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, రమేష్, లక్ష్మణ్, భూమన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### - ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

**బెజ్జూర్,ప్రభాతవార్త**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మంగళవారం బెజ్జూర్ మండల కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ముందుగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివాసి జెండాను ఎగరవేసి మధ్యాహ్నం 12 గంటల వరకు మండల కేంద్రానికి చేరుకుని మండల నలుమూలల నుండి వచ్చిన ఆదివాసులచే భారీ ర్యాలీ ఉంటుందని, ఆదివాసి సంస్కృతి సాంప్రాయాల ప్రకారం నృత్యాలతో ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి సభను ప్రారంభించడం జరుగుతుందని కావున అత్యధిక సంఖ్యలో ఆదివాసులు విచ్చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## తలమడుగు హస్సేన్, హుస్సేన్‌లను దర్శించుకున్న భక్తులు

**తలమడుగు, ప్రభాతవార్త**

మొహరం పండుగలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలోని హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో అక్కడ కొలువుదీరిన హస్సేన్ హుస్సేన్‌లు భక్తులు ముందుకు దర్శనం ఇవ్వడానికి వచ్చారు. దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు హాజరయ్యారు. సోమవారం భక్తులు హస్సేన్, హుస్సేన్ మలిదా కిచిడీలను ఎక్కించారు.







## ఎల్చల దత్తాత్రేయకు ఘన సన్మానం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆంగ్ల సాహిత్యంలో పరిశోధన చేసిన ఓయూ జేఏసీ అధ్యక్షుడు ఎల్చల దత్తాత్రేయ డాక్టరేట్ పొందారు. ఈసందర్భంగా సోమవారం దత్తాత్రేయను తన స్వగ్రామం రుయ్యాడిలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ పోతారెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ డాక్టరేట్ తీసుకోవడం మాకు ఎంతో గర్వకారణమన్నారు. ఆ గ్రామానికే వన్నె తెచ్చాడు, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ కొప్పుల గంగన్న, గొనెల స్వామి, సత్రోజు ప్రసాద్, మహేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లోక ప్రవీణ్‌రెడ్డి, గోక కమలేశ్‌రెడ్డి, గాజుల సాంబశివ్, సాగర్‌రెడ్డి, అరుగుల సత్యనారాయణ, శివదాస్ పాల్గొన్నారు.



## రుయ్యాడి సవార్లను దర్శించుకున్న బీఎస్పీ జిల్లా నాయకులు

**తలమడుగు, ప్రభాతవార్త**

మండలంలోని రుయ్యాడి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన హస్సేన్ -హుస్సేన్ సవార్లను బీఎస్పీ జిల్లా నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగు బాపు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, స్వేరోస్ జిల్లా కార్యదర్శి బిట్ల చైతన్య, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు ప్రారంభం

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చామనపల్లి మరియు పీచర ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. వేడుకలను ఘనంగా నిర్వహించుకుని స్వతంత్ర భారర వజ్రోత్సవ ప్రాముఖ్యతను విరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్, విద్యారాణి, సర్పంచ్‌లు పరిగెల గంగాధర్, బుర్రి లత భూమేష్, ఎస్‌ఎంసి చైర్మన్ శ్రీనివాస్, ఎంపిటిసి అనిత సురేష్, ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, హంసలత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే ప్రజావాణి లక్ష్యం

❄ **కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ రాహుల్‌రాజ్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తీర్చడంలో అధికారులు ముందుండాలని, ప్రజావాణి ముఖ్యలక్ష్యం సమస్యలు తీర్చడమేనని అన్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని బొంబాయిగూడకు చెందిన గోగు పోచయ్య తన భూసమస్యను తీర్చాలని , బెజ్జూర్ మండలంలోని బారెగూడ గ్రామానికి చెందిన అమ్మక్క పట్టా మార్చాలని, రెబ్బెన మండడలంలోని తక్కళ్లపల్లి బంకపోచం తనకు వరద నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి సంబంధించి గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు సెలవు మంజూరు చేయాలని అలాగే లింగాపూర్ మండలానికి చెందిన జాదవ్ నందిని గురుకుల కళాశాలలో సీటు ఇప్పించాలని కోరడం జరిగిందని అనంతరం కలెక్టర్ ప్రజావాణి సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభ

జైనూర్,ప్రభాతవార్త

ఈనెల 9న జరుగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం జైనూర్ మార్కెట్ కమిటి యార్డులో నిర్వహించుటకు నిర్ణయించినట్లు నిర్వహణ కమిటి సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఏర్పాట్లకోసం స్థలం పరిశీలించారు. జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల నుండి భారీ ఎత్తున ఆదివాసులు జైనూర్‌కు తరలి రావాలని పిలుపుఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు ప్రతీ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాలు ఆవిష్కరించాలన్నారు. అనంతరం జైనూర్‌లో నిర్వహించే సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో కమిటి సభ్యులు మొతిరాం, ఉర్వేత మొహన్, జాలింషావు, శేషు, జంగు, వామన్, రమాకాంత్, తదితరులు ఉన్నారు.



## మొహర్రం పీరీలకు మలీద

లక్ష్మణచందా,ప్రభాతవార్త

మొహర్రంను పురస్కరించుకుని పూజించే పీరీలకు (పంజెలు) సోమవారం మలీద సమర్పించారు. తమ రాజ్యంలోకి ప్రజల రక్షణ కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన హసన్, హుస్సేన్‌ల త్యాగానికి ప్రతిష్టి చేసి ఐదు రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి మొహర్రం రోజు నిమజ్జనం చేస్తారన్న సంగతి తెలిసిందే. ఈ పండుగను ముఖ్యంగా మండలంలోని మునిపెల్లి గ్రామంలో మిగతా గ్రామాల కంటే భిన్నంగా ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే ఆయా గ్రామాలలోని మసీదులలో గల పీరీలకు కుల మతాలకతీతంగా మలీద (తీపి నైవేద్యం) సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.





## కొనసాగుతున్న వీఆర్‌ఏల నిరసన

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్‌ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె సోమవారం 15వ రోజుకు చేరుకుంది. వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పే స్కేల్ జీవోను విడుదల చేయడంతో పాటు 55 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగావశం కల్పించాలన్నారు. అదే విధంగా అర్హత కలిసిన వీఆర్‌ఏలకు ప్రమోషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. వీఆర్‌ఏల సమస్యలపై నిర్లక్ష్యం తగదని అన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని వెల్లడించారు. వర్షానికి లెక్క చేయకుండా సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఉపాధ్యాక్షుడు గంగాధర్ , కార్యదర్శి షేక్ అమీర్, సాయినాథ్, ఎమ్మడి సాయన్న, వివిధ గ్రామాలకు చెందిన వీఆర్‌ఏలు, తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో డిటిడిఓ మణెమ్మ

## జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర స్థాయి జావలిన్ త్రో పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో రాణించాలని డిటిడిఓ మణెమ్మ ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని డిటిడిఓ కార్యాలయంలో జావలిన్ త్రో పోటీల్లో అండర్ -14 బాలికల విభాగంలో ఆసిఫాబాద్ గిరిజన క్రీడా బాలికల పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 7న హన్మకొండలోని జేఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన ప్రథమ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు సాక్షి బంగారు పతకం, పెందూర్ తీర్థ కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఈ క్రీడా స్ఫూర్తిని భవిష్యత్‌లో కొనసాగిస్తు భవిష్యత్‌లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రదానోపాధ్యాయుడు ఏసీఎంఓ ఉద్దవ్, పిడి మీనారెడ్డి, అథ్లెటిఎక్స్ శిక్షకుడు విద్యాసాగర్, జిసిడిఓ శకుంతల, ఏటిడిఓ క్షేత్రయ్య, తదితరులు ఉన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## పాదయాత్రను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

భారతదేశ స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కుమ్రం భీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 9న దేశ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని అదే విధంగా ఆజాదికి గౌరవ యాత్ర దేశ వ్యాప్తంగా జిల్లాల వారిగా 75 కిలోమీటర్ల పాదయాత్రను జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో సిర్పూర్(టి) మండలం నుండి ఉదయం 9 గంటలకు ప్రారంభమై పెద్దబండ, చింతకుంట,చుంచుపల్లి, గన్నారం, ఈస్‌గాం,భట్టుపల్లిరోడ్, కాగజ్‌నగర్ అంబేద్కర్ చౌక్ నుండి బాలాజీనగర్, వినయ్‌గార్డెన్, వంకుల మీదుగా జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చరణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## గజ్జిగూడ పాఠశాలలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలు ప్రారంభం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ గజ్జిగూడ పాఠశాలలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు మంగళవారం ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏటుకూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈనెల 8 నుండి 22 వరకు 15 రోజులు పాటు వజ్రోత్సవ వేడుకలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా విద్యార్థులకు స్వాతంత్ర్యం ఉద్యమ చరిత్ర గురించి , స్వాతంత్ర్య సమరయోధుల గురించి ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వస్తున్నట్లు తెలిపారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే ఈ రోజు స్వాతంత్ర భారతదేశమని , వేల కొలది వీరులు ప్రాణాలను ఫణంగా పెట్టి మనకు స్వేచ్ఛ వాయువుని అందించారన్నారు. ఆ మహానుబావులందరికి ఈ సందర్భంగా స్మరించుకోవాలని, ప్రతీ ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక శ్రీనివాస్, మనోజ్‌కుమార్, విజయరావు, సరస్వతిరావు సునిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన ఇల్లు

బెజ్జూర్,ప్రభాతవార్త

బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన చౌదరి శాంతాబాయి యొక్క ఇల్లు ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి సోమవారం ఉదయం కూలిపోయింది. ఇంట్లోని సామాగ్రి ధ్వంసమయ్యాయి. దీంతో తనకు ఉండడానికి ఎలాంటి ఆవాసం లేనందున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె అధికారులను వేడుకుంది.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి పలు వినతులు అందినట్లు తెలిపారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించి సంబంధిత శాఖలకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్ తదితరులున్నారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణల నమోదు గడువు ఈనెల 10 వరకు పొడగింపు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణల నమోదు గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను 9100678543కి వాట్సప్‌కు పంపాలని, ఇన్నోవేటర్స్ నుంచి అందుకున్న దరఖాస్తుల నుంచి మొదటి షార్ట్ లిస్ట్ తయారు చేసి, ప్రతి జిల్లా నుంచి ఐదు వరకు ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని, మరిన్ని వివరాలకు ఇన్నోవేటర్ జిల్లా సమన్వయకర్త బి.రవినందన్ రావును 9951504622కు సంప్రదించాలని సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ప్రజావాణిలో కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాదాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రవి అధికారులకు ఆదేశించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది ప్రజల సమస్యలకు సంబంధిచిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత,అరుణశ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబందిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాదాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబదిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అఅదనపు కలెక్టర్లు బిఎస్ లత,అరుణశ్రీ, జగిత్యాల కోరుట్ల ఆర్‌డివో లు మాధురి,వినోద్ కుమార్,డిఆర్‌డివో వినోద్,జిల్లా వ్యవసాయ అధికారి



సురేష్ కుమార్ జిల్లా పంచాయితి అధికారి హరి కిషన్, ఎల్‌డియం వెంకటరెడ్డి,సిపివో పూర్ణ చందర్,డివైయస్‌వో నరేష్,బిసి,ఎస్సి వెల్ఫేర్ కో ఆర్డినేటర్లు వెంకట రమణ,హరి ప్రసాద్,డియం మార్క్‌ఫెడ్ దివ్య భారతి,జిల్లా విద్యాదికారి జగన్ మోహన్ రెడ్డి,అటవి శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు,ఎంప్లాయిస్ ఆఫీసర్ సత్యమ్మ,వెనుకబడిన తరగతుల అభివృద్ది అధికారి సాయిబాబా,మున్సిపల్ కమిషనర్లు,కలెక్టరేట్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు కవితల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆగస్టు 16న సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు కవుల నుంచి దేశ భక్తి పనూరితమైన కవితలను ఆహ్వానిస్తున్నామని, కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ కవితలు, పద్యాలు, 20 పంక్తులు మించకుండా ఉండాలని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని దేశభక్తి పూరితమైన కవితాంశం ఉండాలని, తమ కవితలను ఈ నెల 11న సాయంత్రం 5గంటలలోగా కలెక్టరేట్‌లోని సి సెక్షన్ సూపరింటెండెంట్ వద్ద ప్రింట్ కాపీ సమర్పించాలని, తర్వాత పంపిన కవితలు పరిగణించబడవని తెలిపారు.

# కరీంనగర్‌లో భారీ తిరంగా ర్యాలీ

- పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** తపాల శాఖ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పోస్టల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై.. హర్ ఘర్ తిరంగా అంటూ నినాదాలు చేశారు. కరీంనగర్ హెడ్‌పోస్టాఫీస్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టర్ బంగ్లా, ఆర్టీసీ బస్టాండ్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర దేవాలయం, కూరగాయల మార్కెట్, టవర్‌సర్కిల్ మీదుగా తిరిగి పోస్టాఫీసుకు చేరింది. ఈ సంధర్భంగా కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తపాలశాఖ హర్ ఘర్ తిరంగా పేరిట జాతీయ జెండాలను ఆఫ్ లైన్, ఆన్‌లైన్‌లో అమ్మాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. కరీంనగర్ డివిజన్ పరిధిలో 20 వేల జెండాలను అమ్మాలని లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటివరకు 10వేలకు పైగా జాతీయ జెండాలు విక్రయించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే డిమాండ్‌ను బట్టి జాతీయ జెండాలను తెప్పిస్తామన్నారు. ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలు అమ్ముతారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఎఎస్పి సునీల్, ఐపివోలు శ్రీనాథ్‌రెడ్డి, రాజు, పోస్టు మాస్టర్ ఫజల్ రహమాన్‌తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రైవేటీకరణకు నిరసనగా మహాధర్నా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు బొంకూరి రవీందర్, బాల్ లింగం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ చేయడం సిగ్గు చేటని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక సమ్మెకు పూనుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సరైంది కాదని అన్నారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఈ బొంకూరి సుదర్శన్, డీఈలు లక్ష్మారెడ్డి, రాజన్న, ఎడిలు వెంకటేశ్వర్లు, విదేశీపాల్, జాక్ నాయకులు రామనుజం, విజయ్, సింగ్ పాల్ తదితరులున్నారు.



# ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో అల్ఫోర్స్ విజయకేతనం

మొదటి పేజీ తరువాయి

సోమవారం నగరంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ 5 వేల లోపు ర్యాంకులు 28 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అంతే గాకుండా 401 మంది అల్ఫోర్స్ విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. డి.సదాశివరెడ్డి జాతీయ స్థాయిలో 242 వ ర్యాంకు, భూక్యా మణికంఠ 375వ ర్యాంకు, రిష్మిత 487, విశ్వనాథ్‌రెడ్డి 577, రాం ప్రణీత్ 597, సాత్విక్ 607, నిష్కాంత్‌రెడ్డి 673, సాయి కౌశిక్ 730, సాయిచరణ్ 845, సిద్దార్థ 1019, నవదీప్ 1382, వెంకటచరణ్ రావు 1655, ఆర్య 1656, రూపాసింగ్ 2005, రేష్మిత 2080, రాజవిగ్నేష్ 2088, సుప్రీం 2090, భార్గవ్‌రెడ్డి 2091, అపూర్వ 2240 వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పటిష్ఠ ప్రణాళికతో విద్యాబోధన విద్యార్థుల కృషి, అల్ఫోర్స్ నిరంతర పర్యవేక్షణతో ఘన విజయం సాధించామని



పేర్కొన్నారు. రాబోయే నీట్, ఎంసెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ విజయంలో ప్రత్యక్షంగా ముఖ్య పాత్ర పోషించిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**సంతోషంగా ఉంది: చొప్పదండి శర్వాణి**

ఐఐటి జేఈఈ మెయిన్స్ 2022 ఫలితాల్లో 96.3 పర్సెంటేజీ రావడం చాలా సంతోషంగా ఉంది. ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత సాధించాను. ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్షలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాను. నా విజయంలో సహకరించిన అధ్యాపక బృందం, తోడ్పడిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు.

